సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

శుక్రవారం | 17 జనవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 86
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.చవితి తె.5.31 వరకు, మఖ మ.1.22, వర్జ్యం రా.9.58 నుంచి 11.41 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.47 నుంచి 9.31 వరకు తిరిగి మ.12.26 నుంచి 1.10 వరకు

# ఇస్రో మరో ఘనత




- జంట ఉపగ్రహాలను నింగిలోకి పంపిన ఇస్రో
- ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికాలది మాత్రమే
- ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్
- అంతరిక్షంలో స్పేడెక్స్ డాకింగ్ సక్సెస్..!
- తాజా ప్రయోగంతో అగ్రరాజ్యాల సరసన భారత్
- శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెల్పిన ప్రధాని మోడీ

# సంపద సృష్టిస్తాం

- ప్రజల ఆదాయం పెంచుతాం
- ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు
- 2047 నాటికి రూ.58.14లక్షలు అవుతుందని అంచనా
- గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

*2047 నాటికి రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం రూ.2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు అవుతుందని తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృాఎద్ధిరేటుపై ప్రజెంటేషన్ ఇచ్చారు.*




2లో


## ఈడీ కార్యాలయం వద్ద రసాభసా

**లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమా? ఎవరు దొంగో తేలుతుంది**

- రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్
- రేవంత్ రెడ్డిపై, తనపై కేసులు ఉన్నాయన్న కేటీఆర్
- ఆ కేసులపై ఇరువురం లైవ్‌లో చర్చకు కూర్చుందామని సవాల్
- ఎలాంటి తప్పు చేయలేదు... చేయబోనని కేటీఆర్ వ్యాఖ్య



## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- 318 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 98 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## రేపు కడపకు షా

*ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లా పర్యటనకు సిద్ధమయ్యారు.*



2లో

- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లనున్న అమిత్ షా
- అమిత్ షాకు హైలెవెల్ డిన్నర్ ఏర్పాటు చేస్తున్న చంద్రబాబు
- 19న దావోస్‌కు బయల్దేరుతున్న చంద్రబాబు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం


- అబద్ధాలు ఆడటంలో మోడీ, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ఒకటే
- ఢిల్లీలో అడుగు పెట్టాలంటే భయపడే పరిస్థితి
- కేజ్రీవాల్, నరేంద్రమోడీ ఢిల్లీకి చేసింది ఏమీ లేదు
- కేజ్రీవాల్ లిక్కర్ పార్ట్‌నర్ బీఆర్ఎస్‌ను తెలంగాణలో ఓడించాం
- ఇప్పుడు ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

*తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంతడ్డి అన్నారు. గురువారం ఢిల్లీలో సీఎం రేవంతడ్డి పర్యటించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల గ్యారెంటీ పోస్టర్లను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పీసీసీ అధ్యక్షుడు దేవేంద్ర యాదవ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, సురేష్ షెట్కార్, షబ్బీర్ అలీ, సంపత్, ఢిల్లీ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.*



3లో

## క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డికి త్వరలో ఇంటి స్థలం



7లో

- సీఎం బాబును కలిసిన నితీష్ కుమార్
- రూ.25 లక్షల చెక్కును బహుకరించిన సీఎం

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 12 మంది నక్సల్స్ హతం
- నక్సలైట్లకు గట్టి ఎదురుదెబ్బ- దక్షిణ బస్తర్ ప్రాంతంలో ఘటన



7లో

*ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఊసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నందున- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.*


## నేడు ఏపి కేబినెట్ భేటీ

- రైతు భరోసా, మహిళల ఉచిత ప్రయాణ పథకాలపై నిర్ణయం ?
- పలు కంపెనీలకు కేటాయించిన భూములకు ఆమోద ముద్ర వేసే ఛాన్స్
- తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్‌పై అభ్యంతరాలపై సమీక్షించే అవకాశం




2లో

## అంతా ఇంతే!




విడివిడిగా ప్రశ్నలకు సమాధానాలు చెప్పే పని తప్పింది సార్

## ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ




- 15 నెలల్లో దాదాపు 50,000 మరణాలు
- ఇరు పక్షాల ఖైదీలను విడుదలకు ఒప్పందం
- గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలను ఉపసంహరణ
- సహాయక చర్యలకు ఆటంకం కలిగించరాదని నిర్ణయం

వివరాలు-6లో

## భూమాత పేరుతో కబ్జాలు


- గత ప్రభుత్వ హయాంలో టీఆర్ఎస్‌లో ఉన్న నేతలు కాంగ్రెస్‌లో చేరారు
- గిరిజనుల భూములను చెరబట్టారు
- మూడు తరాలుగా అక్కడే ఉంటున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలన్న ఎంపీ
- భూమాత చట్టాన్ని తెచ్చామని చెప్పిన మంత్రే భూములు లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం
- సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పందించాలి : ఎంపీ రఘునందన్



7లో

*తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూమాత పేరుతో గత ప్రభుత్వంలో గుర్తైన భూములను కాపాడుతామని కాంగ్రెస్ నేతలే వేలకోట్ల భూకబ్జాకు పాల్పడుతున్నారని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆరోపించారు.*

## 8వ వేతన సంఘంకు కేంద్రం సై!



6లో

- త్వరలోనే 8వ వేతన సంఘం చైర్మెన్‌ను నియామకం
- ఉద్యోగులకు పెరగనున్న భారీగా పెరగనున్న జీతాలు
- కనీస మూల వేతనం రూ.18000గా ఉండే అవకాశం
- బినెట్ నిర్ణయాలను వెల్లడించిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

## డాక్టర్లు, నర్సులు సమన్వయంతో పనిచేయాలి



2లో

- ఆసుపత్రిలో సిసి రోడ్లు, డ్రైయినేజీని ఫిబ్రవరిలోగా పూర్తిచెయ్యాలి
- ఏలూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

*రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో టీం స్పిరిట్ తో పనిచేసి పేదలకు వైద్యసేవలు అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.*

## విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణే లక్ష్యం

- ఆర్థికంగా నష్టాల్లో ఉన్న ప్లాంట్
- కేంద్ర కేబినెట్ సమావేశంలో స్టీల్ ప్లాంట్‌పై చర్చ
- భారీ సాయం అందించాలని కేంద్రం నిర్ణయం
- కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి వెల్లడించే అవకాశం



2లో



# విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణే లక్ష్యం

ఢిల్లీ: ఆర్థికంగా నష్టాల్లో ఉన్న రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధమైంది. ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా, నిర్వహణ పరంగా నష్టాలను ఎదుర్కొంటోంది. దీన్ని అధిగమించేందుకు భారీగా సాయం అందించాలని నిర్ణయించింది. గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో స్టీల్ ప్లాంట్ అంశంపై చర్చ జరిగింది. ఆర్థిక వ్యవహారాల కేబినెట్ ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు సమాచారం. రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్‌ను నడిపేందుకు సిద్ధమైనట్లు సమాచారం. దీనికి సంబంధించిన విధివిధానాలను కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి శుక్రవారం వెల్లడించే అవకాశముంది. ఇటీవల సీఎం చంద్రబాబు.. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసినప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక ప్యాకేజీ అందించాలని కోరిన విషయం తెలిసిందే. స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కాదని గతంలోనే కేంద్ర మంత్రి కుమారస్వామి వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ మార్గాలపై పలుమార్లు మంత్రిత్వశాఖ చర్చలు జరిపింది. నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని కేంద్రం గతంలో నిర్ణయం తీసుకుంది. కనీస సామర్థ్యంతో పనిచేస్తుండడమే నష్టాలు పెరిగిపోవడానికి కారణమని కేంద్రం అంచనాకు వచ్చింది. దీంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇతర ఉక్కు పరిశ్రమల మాదిరిగా సొంతంగా గనులు లేకపోవడమే విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలకు కారణమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. సెయిల్‌లో విలీనం చేయాలన్న డిమాండ్‌ను కూడా కార్మిక సంఘాలు చేస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో కార్మికుల ఆశలు చిగురించాయి. విశాఖ ఉక్కు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.


# సంపద సృష్టిస్తాం

**● ప్రజల ఆదాయం పెంచుతాం ● ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు ● 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం ● 2047 నాటికి రూ.58.14లక్షలు అవుతుంద ని అంచనా ● గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారు ● పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారు ● మళ్లీ రాష్ట్ర ప్రగతిని గాడిలో పెడుతున్నాం స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

అమరావతి: 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు వునరుద్ఘాటించారు. ప్రస్తుతం రూ.2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14లక్షలు అవుతుందని తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృాఎద్ధిరేటుపై ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జీవనాడి. గత ప్రభుత్వ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు. సంపద సృాఎష్టిస్తాం..



ప్రజల ఆదాయం పెంచుతాం. అభివృాఎద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చా. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చాం ఓపెన్ స్కై పాలసీ ద్వారా దుబాయ్-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రవేశపెట్టాం. హైదరాబాద్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టాం. 163 కి.మీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాం. అందుకే తెలంగాణకు హైదరాబాద్ నుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇంటిని జియో ట్యాగ్ చేసి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తున్నాం. నేషనల్ పేమెంట్ గేట్‌వే ద్వారా ఎన్‌పీ ఖాతాలు తీసుకుంటున్నాం. విపత్తు సమయాల్లో




పరిహారం అందించేందుకు బాధితుల ఇళ్లు, బ్యాంకు ఖాతాల విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఇంటికి జియో ట్యాగ్, ఎన్‌పీ ఖాతాతో ఇబ్బందులు అధిగమించవచ్చు

**వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం**

ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలి. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం. గతంలో నేను చెప్పింది.. ఇప్పుడు జరిగేది ప్రజలకు వివరించాం. ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకెళ్తున్నాం. విజన్ డాక్యుమెంట్‌కు దేశంలో తొలిసారి 16లక్షల వ్యూస్ ఇచ్చారు. వికసిత్ భారత్‌కు కూడా ఈ స్థాయిలో స్పందన రాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాం. పది సూత్రాలతో మళ్లీ విజన్ రూపొందించాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం లక్ష్యం. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి నిరంతరం శ్రమించాలి. పేదలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి కార్యక్రమం చేపట్టాలి. ధనికులు తమ శక్తి సామర్థ్యాల మేరకు కార్యక్రమాలు చేపట్టాలి. ఇప్పటికే సంపద సృాఎష్టిలో పీ-3(పబ్లిక్-ప్రైవేట్- పార్టనర్‌షిప్) గేమ్‌ఛేంజర్‌గా నిలిచింది. అందుకే పీ-4 విధానం తీసుకొచ్చాం. ప్రజలను ఆర్థికంగా పైకి తేవడానికి పీ-4 విధానం (పబ్లిక్-ప్రైవేట్- పీవుల్-పార్టనర్‌షిప్) గేమ్ ఛేంజర్ కానుంది.

**ఈసారి వృాఎద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా**

గతేడాదితో పోలిస్తే ఈసారి 4.03 శాతం వృాఎద్ధి సాధించాం. ఈసారి వృాఎద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం. రాష్ట్ర వనరులు, ఎఫ్‌ఆర్‌బీఎం ద్వారా రూ.3.23లక్షల కోట్లు ఖర్చు పెట్టొచ్చు. 15శాతం వృాఎద్ధితో వచ్చే ఏడాదికి జీఎస్‌డీపీ 18.47లక్షల కోట్లుగా ఉంటుంది. రూ.64,600 కోట్ల ఎఫ్‌ఆర్‌బీఎంకు అవకాశం వస్తుంది. దీని వల్ల రాష్ట్రానికి రూ.1,20,056 కోట్ల ఆదాయం వస్తుంది. ఇదే విధంగా వృాఎద్ధి సాధిస్తే ఏడాదికి అదనంగా రూ.20,645 కోట్లు వస్తుంది అని సీఎం వివరించారు.

# డాక్టర్లు, నర్సులు సమన్వయంతో పనిచేయాలి

**● ఆసుపత్రిలో సిసి రోడ్లు, డ్రైయినేజీని ఫిబ్రవరి 28వ తేదీ లోగా పూర్తిచెయ్యాలి ● ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాధమిక సేవలుతోపాటు స్పెషాలిటీ చికిత్సలు పొందే విధంగా చర్యలు ● ఏలూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికతనిఖీ చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్**



ఏలూరు, సూర్య బ్యూరో : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో టీం స్పిరిట్ తో పనిచేసి పేదలకు వైద్యసేవలు అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని నిర్వహించే డిఆర్సి సమావేశానికి హాజరయ్యే ముందు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీలో భాగంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను కలిసి ఆరా తీశారు. ఎముకల విభాగంలో ఎముకలకు సంబంధించిన చికిత్స నిమిత్తం వచ్చిన వ్యక్తితో మంత్రి మాట్లాడుతూ ఉదయం ఆసుపత్రికి ఎన్నిగంటలకు వచ్చారని మంత్రి అడుగగా 9 గంటలకు వచ్చానాని మంత్రికి తెలిపారు. తొమ్మిది గంటలకు వచ్చిన రోగులను ఇంతవరకు చూడకపోవడంపై మంత్రి డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి రోగులకు సేవలు అందించాలని తెలిపారు. అదే విధంగా ఓపి కి సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకొని రోజువారీ ఓపిలు ఎంత వచ్చేది, వాటికి సంబంధించిన కంప్యూటర్ లో నమోదు చేసిన నివేదికను మంత్రి పరిశీలించారు. బ్లడ్ బ్యాంక్ ను పరిశీలించి బోర్డులో వివరించిన వివరాలు తప్పుగా ఉండడం గమనించి సంబంధిత సెంటర్ ఇన్ ఛార్జిని మంత్రి నిలదీశారు. డ్రైయినేజీ, సిసి రోడ్లు, పంవు లీకేజి లకు సంబంధించి ఫిబ్రవరి 28వ తేదీ లోగా డ్రైయిన్ లు, సిసి రోడ్లు, పూర్తిచెయ్యాలని వైద్య విధాన పరిషత్ ఇఇ ని మంత్రి ఆదేశించారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు.కంటి విభాగాన్ని, ఐసియు, అభా రిజిస్టర్ ని మంత్రి తనిఖీ చేశారు. ఐసిలో వైద్య సేవలు పొందుతున్న రోగులను పరామర్శించి వారియొక్క ఆరోగ్య స్థితిగతులను, వైద్య సేవలను గురించి ఐసియు లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శ్యామ్ అనే వ్యక్తి మంత్రిని కలిసి తన భార్యా అంగవైకల్యంతో మంచానపడి జీవిస్తుందని 6 వేల రూపాయలు దివ్యాంగుల పెన్షన్ పొందుతున్నామని ,దీని స్థానంలో 15 వేలు రూపాయలు పించను మంజూరు చేయించమని మంత్రిని కోరగా మంత్రి ఆమెకు సంబంధించిన అర్జీని తీసుకొని విచారణ చేయిస్థామని తెలిపారు. ఆసుపత్రి తనిఖీ అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు జనరల్ ఆసుపత్రికి వైద్య సేవలు అందించడంలో మంచి పేరువుందని, జిల్లాలు విడుపోయినతర్వాత ఏలూరు జిల్లాలో జనరల్ ఆసుపత్రి ఉండటం అదృాఎష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 600 పడకలు గల ఈ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సిగ్ సిబ్బంది సమన్వయంతో టీం స్పిరిట్ తో రోగులకు వైద్య సేలవలు అందించలో సమాయత్తం చేయడానికి కృాఎషిచేస్తాని తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సింగ్ డిపార్ట్ పెంట్ వారీగా ఖాళీలు ఉన్నాయని, పేషెంట్ తరవున వీల్ చైర్స్ , పరికరాలు, యంత్రాలు, తర్వాత డిఆర్ సిలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆధ్వర్యంలో శాసన సభ్యులతో ఆసుపత్రి అభివృాఎద్ధికి అవసరమైన చర్యలను తీసుకోవడానికి కృాఎషిచేస్తామని చెప్పారు. గుండెకు సంబంధించిన వైద్యులు ఈ ఆసుపత్రికి అవసరమని పార్లమెంట్ సభ్యులు, దాతల సహాయాన్ని కోరతామని, అలాగే రాబోయే రోజుల్లో అన్ని ప్రాధమిక వైద్య సేవలుతోపాటు స్పెషాలిటీ చికిత్స ఉండేలాగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తనిఖీలో మంత్రి వెంట



ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యం.ఎస్.రాజు, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, ఘంటా మురళి ,ఆసుపత్రి డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో టీం స్పిరిట్ తో పనిచేసి పేదలకు వైద్యసేవలు అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

గురువారం స్థానిక కలెక్టరేట్ లోని నిర్వహించే డిఆర్సి సమావేశానికి హాజరయ్యే ముందు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీలో భాగంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను కలిసి ఆరా తీశారు. ఎముకల విభాగంలో ఎముకలకు సంబంధించిన చికిత్స నిమిత్తం వచ్చిన వ్యక్తితో మంత్రి మాట్లాడుతూ ఉదయం ఆసుపత్రికి ఎన్నిగంటలకు వచ్చారని మంత్రి అడుగగా 9 గంటలకు వచ్చానాని మంత్రికి తెలిపారు. తొమ్మిది గంటలకు వచ్చిన రోగులను ఇంతవరకు చూడకపోవడంపై

# టీడీపీలో ముగియబోతున్న సీనియర్ల శకం

**● అధికారం వచ్చి ఆరు నెలలైన వెలుగులోకి రాని నేతలు ● సొంత టీమ్ ఏర్పాటులో యువనేత ● ప్రాధాన్యత దక్కని యనమల, కమిడి, నిమ్మకాయల, దేవినేని, ప్రత్తిపాటి తదితరులు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీలో సీనియర్ల శకం ముగిసినట్లేనా? అవుననే సమాధానం ఆ పార్టీలో ఎక్కువగా వినపడుతోంది. వారెక్కడైనా కనపడుతున్నారా? వారి వాయిస్ ఎక్కడైనా వినపడుతుందా? అని ఆ పార్టీ నేతలే ఎదురు ప్రశ్న వేస్తున్నారు. ఒక జిల్లా కాదు.. రాష్ట్రంలోని దాదావు అన్ని జిల్లాల్లోని సీనియర్లు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటినా ఆ సీనియర్ల హవా ఎక్కడా కనపడటకపోవడంతో వీరి పరిస్థితి అయిపోయిందనే భావన ఆ పార్టీలో వినపడుతోంది. చిన్నపాటి పనులకు కూడా పెద్ద తరం నేతలను కార్యకర్తలు సంప్రదించడం లేదు. దీంతో కొందరు సీనియర్లు ఇంటికి పరిమితం అవుతున్నారు. మరి కొందరు తమ కుమారులకు అప్పగించిన వ్యాపార వ్యవహారాలపై ఇప్పుడు దృాఎష్టి సారిస్తున్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి ఎన్టీ ఆర్ తరం నుంచి ఇదే విధానం సాగుతోంది. సాధారంగా ప్రాంతీయ పార్టీల్లో ఇదే విధానం సాగుతుంది. అది టీడీపీనా, వైసీపీనా అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ముఖ్య అనుచరులుగా వ్యవహరించిన అనేక మంది సీనియర్లు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయిన తరువాత తెరమరుగు అయ్యారు. అక్కడ ఒక్క తరంతోనే ఈ విధానం ముగిసిపోతే టీడీపీలో మూడు తరాల్లోనూ కొనసాగుతోంది. టీడీపీలో తొలితరం ఎన్టీఆర్ తో మొదలయ్యింది. సినిమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఆయన వెంట నడిచిన తొలితరం నేతల్లో అనేక మంది 1995లో జరిగిన నాయకత్వ మార్పు తర్వాత క్రమంగా తెరమరుగయ్యారు. చంద్రబాబు కోటరీలో చేరిన పలువురు కీలకంగా మారిపోయాయి. దేవేందర్ గౌడ్, ఎలిమినేటి మాధవరెడ్డి, యనమల రామకృాఎష్ణుడు, కోటగిరి విద్యాధర్ రావు, అశోక్ గజపతిరాజు వంటి వారు ఆ జాబితాలో ముందువరుసలో నిలిచారు. అందుకు తగ్గట్టుగానే వారందరికి చంద్రబాబు సారధ్యంలోని టీడిపీ పెద్దపీట వేసింది. కీలక బాధ్యతలు కట్టబెట్టింది. ఇప్పుడు మరోసారి టీడీపీలో తరం మారుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. త్వరలోనే మూడోతరం నాయకత్వం ఆ పార్టీని చేజిక్కించుకోబోతోంది. నారా చంద్రబాబు వారసుడిగా నారా లోకేశ్ ఇప్పటికే తానేంటో నిరూపించుకుంటున్నారు. ప్రతిపక్షంలో ఉండగా యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లోనూ కొంత గుర్తింపు సాధించారు. ప్రధాన కార్యదర్శి హోదాలో టీడీపీ వ్యవహారాల్లోనూ ముఖ్య భూమిక పోషిస్తున్నారు. తద్వారా అటు పార్టీలో, ఇటు ప్రజల్లో పట్టు పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారు. అందుకు అనుగుణంగా తన సొంత టీమ్ ను సిద్ధం చేసుకుంటున్నారు. అందువలననే పలువురు సీనియర్లు తెరమరుగవుతున్నారు. ఉదాహరణకు యనమల రామకృాఎష్ణుడు, కిమిడి కళా వెంకట్రావు, నిమ్మకాయల చినరాజప్ప, దేవినేని ఉమామహేశ్వర రావు, ప్రత్తిపాటి వుల్లారవు వంటి వారిని చూడొచ్చు. టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా యనమలకి ఎన్నడూ క్యాబినెట్ హోదాకి తగ్గని పదవులు కట్టబెట్టారు. అధికారంలో ఉంటే తొలుత స్పీకర్, ఆ తర్వాత మంత్రి విపక్షంలో ఉంటే పీఏసీ చైర్మన్ లేదా మండలిలో విపక్ష నేత పెదా ఇలాంటి వివిధ పదవులు ఆయనకు దక్కాయి. కానీ మూడున్నర దశాబ్దాల తర్వాత తొలిసారి ఆయన ఎటువంటి ప్రాధాన్యత కలిగిన పోస్టుల్లోనూ కనిపించడం లేదు. ఇక మార్చిలో ముగియబోతున్న ఎమ్మెల్సీ పదవిని కొనసాగిస్తారా లేదా అన్నది కూడా ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది. కిమిడి కళా వెంకట్రావు పరిస్థితి కూడా దాదావు అంతే. ఆయన మధ్యలో ప్రజారాజ్యంలోకి వెళ్లినప్పటికీ తిరిగి టీడీపీలో చేరగానే ఏపీ టీడీపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. అలాంటి కళావెంకట్రావుకి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కూడా చివరి వరకూ ఊగిసలాటగానే కనిపించింది. ఆఖరికి సొంత సీటు ఎచ్చెర్లను త్యాగం చేసి, చీవురుపల్లిలో బొత్సా సత్యన్నారాయణను ఢీకొట్టాల్సి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా వీచిన పెనుగాలిలో బొత్సా కోటను బద్దలు కొట్టి గట్టెక్కినప్పటికీ మంత్రి పదవి మాత్రం దక్కలేదు. ఓవైవు చంద్రబాబు క్యాబినెట్లో, మరోవైవు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన నాయకుడికి ఇప్పుడు ప్రాధాన్యత కనిపించడం లేదు. గంటా శ్రీనివాసరావు పరిస్థితి కూడా అంతే ఎప్పుడూ క్రియాశీలకంగా వ్యవహరించే ఆయన ప్రస్తుతం ప్రాధాన్యత లేకపోవడంతో పెద్దగా వార్తల్లో కనిపించడం లేదు. మొన్నటి ఎన్నికల్లో ఆయనకు టికెట్ కూడా చివరి




నిమిషం వరకూ ఊరించి, ఆఖరి విడతలో కట్టబెట్టిన వైనం గమనార్హం. ఎన్టీఆర్ పాలనా కాలంలో చక్రం తిప్పిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఏకంగా ఏడుసార్లు ఎమ్మెల్యే. రాష్ట్ర విభజన తర్వాత గడిచిన మూడు దఫాలుగా రాజమండ్ర రూరల్ స్థానంలో గెలుస్తూ వస్తున్నారు. కానీ ఆయన ఆశలు పండడం లేదు. అమాత్య హోదా కోసం చేసిన ప్రయత్నాలు ఫలించడం లేదు. రాజమండ్ర రూరల్ సీటు త్యాగం చేసి నిడదవోలుకి బదిలీ మీద వెళ్లిన కందుల దుర్గేశ్ జనసేన కోటాలో మంత్రి హోదా దక్కించుకోగా, బుచ్చయ్యకి మాత్రం ఎదురుచూవులతోనే సరిపోయింది. ఉమ్మడి కృాఎష్ణాజిల్లాలో మైలవరం నియోజకవర్గం నుంచి పోటీ చేయాల్సిన మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావుకు సీటు లభించలేదు. వైసీపీలో కొనసాగిన వసంత కృాఎష్ణ ప్రసాద్ టీడీపీలో సీటు సంపాదించుకున్నారు. గెలిచిన తరువాత రాజకీయంగా తన ప్రత్యర్థి అయిన దేవినిని ఉమాకు పార్టీలో ఎటువంటి ప్రాధాన్యత లేకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. బుడమేరు వరద సమయంలో వరద నివారణ చర్యల్లో ధేవినేని ఉమా క్రియాశీలకండా వ్యవహరించారు. సాగునీటి పారుదల శాఖ మంత్రిగా పని చేసిన అనుభవంతో వరదల సమయంలో ప్రస్తుత సాగునీటి పారుదల శాఖ మంత్రికి చేదోదువాదోడుగా నిలిచారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమాకు అవకాశం వస్తుందని అంతా భావించారు. అయితే పార్టీ ఇతరులకు ప్రాధాన్యత ఇచ్చింది. ఒకప్పుడు జిల్లాలో చక్రం తిప్పిన దేవినేని ఉమా ఇప్పుడు పార్టీ ఆఫీసుకు కూడా పెద్దగా రావడం లేదు. గుంటూరు జిల్లాలో మాజీ మంత్రి పత్తిపాటి వుల్లారావు పరిస్థితి కూడా ఇంతే.

## ఎన్టీఆర్ 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు, పద్మశ్రీ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని జనవరి 18న రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ కోరారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని భావించి తెలుగుదేశంపార్టీని స్థాపించి బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలబడిన ఎన్టీఆర్ వర్ధంతి రోజున రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించాలి. సమాజానికి ఉపయోగపడేటువంటి పలు సేవాకార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించి ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ నాయకులు పనిచేయాలి.

## రేపు అమిత్ షా కడప జిల్లా టూర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లా పర్యటనకు సిద్ధమయ్యారు.. ఈ నెల 18న గుంటూరుతో పాటు కడప జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన కొనసాగనుంది.. శనివారం రోజు సీఎం చంద్రబాబు గుంటూరు, కడప జిల్లాల పర్యటన ఖరారైంది.ఉదయం గుంటూరు జిల్లా పర్యటనలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు.. అనంతరం వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంటును ప్రారంభిస్తారు.. ఆ తర్వాత కడప జిల్లాలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు ఏపీ ముఖ్యమంత్రి.. మధ్యాహ్నం నుంచి కడప జిల్లాలో పర్యటించనున్నారు సీఎం చంద్రబాబు. ఇక అదేరోజు సాయంత్రం ఉండవల్లిలోని తన నివాసంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు మర్యాదపూర్వకంగా డిన్నర్ ఇవ్వబోతున్నారు.. మరోవైవు ఈనెల 19వ తేదీన దావోస్ పర్యటనకు సీఎం చంద్రబాబు బయల్దేరి వెళ్లనున్నారు.

## నేడు ఏపి కేబినెట్ భేటీ



అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రేవు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం కానుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో ఏపీ కేబినెట్ సమావేశం జరగనుంది. అయితే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం-జనసేన-బీజేపీ నేతృాఎత్వంలోని కూటమి.. సూపర్ సిక్స్ పథకాలు హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఈ సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. మరీ ముఖ్యంగా ఎప్పటి నుంచో ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుతో పాటు రైతు భరోసా సహా ఇతర సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ఈ కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో రైతు భరోసా హామీల అమలుపై మంత్రివర్గం చర్చించనుంది. ఇక వివిధ ప్రాజెక్టుల్లో భాగంగా పలు కంపెనీలకు భూములు కేటాయించగా.. వాటికి ఆమోద ముద్ర వేసే ఛాన్స్ ఉంది. మరోవైవు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా గత ప్రభుత్వ మద్యం పాలసీని రద్దు చేసి.. మళ్లీ ప్రైవేటు వ్యక్తులకే టెండర్లు పిలిచి.. మద్యం షావులు కేటాయించింది. అయితే ఈ మద్యం దుకాణాల్లో 10 శాతం గీత కార్మికులకు కేటాయిస్తామని ఇప్పటికే హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గీత కార్మికులకు 10 శాతం మద్యం షావుల అంశంపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. మరోవైవు.. మంత్రివర్గ సమావేశం తర్వాత రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, ఇతర అంశాలపైనా మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించే అవకాశాలు ఉన్నాయి. ఇక అదే సమయంలో సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనపైనా ఏపీ కేబినెట్‌లో చర్చించనున్నారు. మరోవైవు.. ఇటీవల సీఎం చంద్రబాబు వివరించిన బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేయగా.. ఈ విషయంలో తర్వాత ఎజెండా ఏంటి అనే అంశంపైనా కేబినెట్‌లో చర్చ జరిగే అవకాశం ఉంది. మరోవైవు.. ఇటీవల జనవరి 2వ తేదీన కూడా ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఆ భేటీలో అమరావతిలో రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న 2 పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## టీడీపీ గొప్ప విజయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కోటి 49వేల సభ్యత్వంతో ఈరోజు గొప్ప విజయం సాధించిందని తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈరోజు ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ సభ్యత్వం విషయంలో తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఓ రికార్డ్ సృాఎష్టించిందని తెలిపారు. ఈ కోటి 49వేల మంది కార్యకర్తలకు రూ.5 లక్షల చొప్పున ప్రమాద బీమా పార్టీ కల్పించినట్లు ఆయన చెప్పారు. పార్టీ కార్యకర్తలకు టీడీపీ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఒక ప్రాంతీయ పార్టీకి కోటి సభ్యత్వం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కృాఎషి, పట్టుదల వల్లే ఇది సాధ్యమైందన్నారు. పార్టీ శాశ్వత సభ్యులుగా 145 మంది లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వం తీసుకోవడంలో మంగళగిరి నియోజకవర్గం చరిత్రలో నిలిచిందన్నారు. శాశ్వత సభ్యత్వంలో మొదటి స్థానంలో మంగళగిరి నియోజకవర్గం నిలిచిందని తెలిపారు. రెండవ స్థానంలో ఆత్మకూరు నియోజవర్గంలో 135 మంది, మూడో స్థానంలో వినుకొండ నియోజవర్గంలో 79 మంది, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో 62 మంది, తణుకులో 60 మంది శాశ్వత సభ్యత్వం తీసుకున్నారని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీకి ఓ బ్రాండ్ గా నిలిచి, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం, పరిశ్రమల స్థాపన, లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు, ఉద్యోగ కల్పన, నూతన పారిశ్రామిక ఆవిష్కరణలతో దూసుకుపోతున్న ఫలితమే ఇదని ఆయన స్పష్టం చేశారు.

## పాల్గొననున్న మంత్రులు, నాయకుల షెడ్యూల్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంగళగిరి ఎన్టీఆర్ భవన్ లో ప్రజా వేదిక కార్యక్రమం ఈ నెల .17 నుంచి అనగా శుక్రవారం నుంచి ప్రారంభం అవుతుంది. ప్రజావేదిక కార్యక్రమంలో మంత్రులు, పార్టీ నాయకులు పాల్గొంటారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటారు. ప్రజల వద్ద నుంచి వారు అర్జీలు స్వీకరిస్తారని పార్టీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నది.

17.01.2025: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస మరియు పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే శ్రీ నక్కా ఆనంద్ బాబు గారు

18.01.2025 : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస్,, రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ , ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు

20.01.2025 : రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారులు ఎంఏ షరీఫ్ మరియు ఆంధ్రప్రదేశ్ కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్

21.01.2025 : రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి మరియు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

22.01.2025 : రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారు, ఎమ్మెల్సీ శ్రీ బీటీ నాయుడు గారు

23.01.2025 : రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ శ్రీమతి పంచుమర్తి అనురాధ గారు

24.01.2025: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస్ గారు, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి సవిత గారు, , ఏపీ కురుబ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మాన్వి దేవేంద్రప్ప గారు

25.01.2025: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్సీ దువ్వారవు రామారావు పాల్గొంటారు.



## అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయాలని అన్నారు. అధికారుల మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. గురువారం తెలంగాణ సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారులు నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. శాఖపరంగా వాస్తవాలనే నివేదించాలని అన్నారు. మంత్రుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దని చెప్పారు. అధికారులు, అమాత్యులు వేర్వేరు కాదన్నారు. మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దని చెప్పారు. ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దని అన్నారు. మీ కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరపండి, వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. రూ. 300 కోట్ల ఎన్ఆర్ఈజీఏ బిల్లులను నిన్న విడుదల చేశామని మంత్రి సీతక్క అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను విడుదల చేశామని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ తరహాలోనే ప్రతి విభాగంలో ఉద్యోగ సమస్యలను ఆన్లైన్లో పరిష్కరించే విధానాన్ని అవలంబించాలని అన్నారు. అర్హులైన ప్రతి గర్భిణి, బాలింత, చిన్నారికి పోషకాహారం అందించాలని అన్నారు. ఆ దిశలో జిల్లా సంక్షేమ అధికారులను సిద్ధ చేయాలని చెప్పారు. అంగన్వాడీ సేవలపై చిన్నారుల పేరెంట్స్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటామన్నారు. ప్రతి నెలలో ఒకసారి ఫోన్ ఇన్ విత్ పేరెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తల్లిదండ్రుల అభిప్రాయాల మేరకు అంగన్వాడీ సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీకి వచ్చే గర్భిణులు కింద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను తొలగించే విధంగా అంగన్వాడి కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. దివ్యాంగుల పరికరాల కోసం తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోని డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం



- అబద్ధాలు ఆడటంలో ప్రధాని మోడీ, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ఒకటే
- ఢిల్లీలో అడుగు పెట్టాలంటే భయపడే పరిస్థితి
- కేజ్రీవాల్, నరేంద్రమోదీ ఢిల్లీకి చేసింది ఏమీ లేదు
- కేజ్రీవాల్ లిక్కర్ పార్టనర్ బీఆర్ఎస్‌ను తెలంగాణలో ఓడించాం
- ఇప్పుడు ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంతడ్డి అన్నారు. గురువారం ఢిల్లీలో సీఎం రేవంతడ్డి పర్యటించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల గ్యారెంటీ పోస్టర్లను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పీసీసీ అధ్యక్షుడు దేవేంద్ర యాదవ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, సురేష్ షెట్కార్, షబ్బీర్ అలీ, సంపత్, ఢిల్లీ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. అవినీతిని అడ్డుకుంటే చాలు ఆ నిధులు పేదలకు పంచవచ్చని చెప్పారు. తెలంగాణలో అదే చేశామని అన్నారు.కేసీఆర్ తెలంగాణను దోచుకున్నారని మండిపడ్డారు. పెట్టబడుల కోసం దావోస్ వెళ్తున్నాం, వచ్చాక ఎన్ని నిధులు తీసుకొచ్చామో చెబుతామని సీఎం రేవంతడ్డి అన్నారు.కేజ్రీవాల్ లిక్కర్ పార్టనర్ బీఆర్ఎస్ను తెలంగాణలో ఓడించామని చెప్పారు. ఇప్పుడు ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ను ఓడిస్తామని సీఎం రేవంతడ్డి అన్నారు. తెలంగాణలో రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని స్పష్టం చేశారు. తెలంగాణలో విజయవంతంగా ఎన్నికల హామీలు అమ లు చేస్తున్నామని ఉద్ఘాటించారు. తెలంగాణలో 55 వేల మందికి ఉద్యో గాలు ఇచ్చామని గుర్తుచేశారు. తెలంగాణలో మహిళల కోసం ఉచిత ప్రయాణం అమలు చేశామన్నారు. తెలంగాణలో తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని సీఎం రేవంత్ తెలిపారు. ఢిల్లీ ప్రజలకు రెండు గ్యారంటీ హామీలు ఇస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో 300 యూ నిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని హామీ ఇస్తున్నామని సీఎం రేవంతడ్డి అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం సోనియా గాంధీ ఎంతో కృషి చేశారని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పార్టీకి చాలా నష్టం జరిగినా సరే.. హామీ నిలబెట్టుకున్నారు తప్ప వెనుకడుగు వేయలేదని ఉద్ఘాటించారు. షీలా దీక్షిత్ సీఎంగా ఉన్నప్పుడు మాత్రమే ఢిల్లీలో అభివృద్ధి జరిగింది తప్ప ఆ తర్వాత పరిస్థితి ఎలాంటి దుస్థితికి చేరుకుందో చూడాలని అన్నారు. ఢిల్లీలో అడుగు పెట్టాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇటు సీఎంగా కేజ్రీవాల్, అటు పీఎంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీకి చేసింది ఏమీ లేదని విమర్శించారు. అబద్ధాలు ఆడటంలో ప్రధాని మోదీ, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ఒకటేనని ఎద్దేవా చేశారు. ఇద్దరూ కలిసి ఢిల్లీని నాశనం చేశారని, ఇద్దరూ వేర్వేరు కాదు. ఒక్కటేనని విమ ర్శించారు. ఢిల్లీని బాగుచేయాలి అంటే కాంగ్రెస్ అధికారంలోకి రావా ల్సిందేనని అన్నారు. వాతావరణ కాలుష్యమే కాదు, రాజకీయ కాలుష్యా న్ని కూడా ఈ ఇద్దరూ కలిసి పెంచారని మండిపడ్డారు. తెలంగాణలో అమలు చేస్తున్న మాదిరిగానే ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఇచ్చిన హామీలు అమలు చేస్తామని సీఎం రేవంతడ్డి స్పష్టం చేశారు.

### తెలంగాణ కల సాకారంలో జైపాల్ రెడ్డి పాత్ర

## చిరస్మరణీయం



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి గారి పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎంఎల్ఏలు గడ్డం వినోద్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాయకులు రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## ఖమ్మం పత్తి మార్కెట్‌లో అగ్ని ప్రమాదం

- మార్కెట్‌ను పరిలిశీలించిన మంత్రి తుమ్మల
- ఆదర్శవంతమైన మార్కెట్‌గా తీర్చి దిద్దుతా అని హామీ



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఖమ్మం పత్తి మార్కెట్లో బుధవారం రాత్ర భారీ అగ్ని ప్రమాదం జరిగింది. దాదావు 400 పత్తి బస్తాలు అగ్నికి ఆహుతయ్యాయి. సంక్రాంతికి ముందు కొందరు వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేసిన పత్తి అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. ఈ ఘటనపై రాత స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.. నేడు ఖమ్మం మార్కెట్ను పరిలిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాత్ర పత్తి కాలిపోవడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. ఖమ్మం మార్కెట్ను ఆదర్శవంతమైన మార్కెట్గా తీర్చి దిద్దుతా అని తెలిపారు. రైతులకు, వ్యాపారస్తులకు సౌకర్యంగా ఉండేలా కొత్త మార్కెట్ను నిర్మిస్తా అని మంత్రి హామీ ఇచ్చారు. మార్కెట్లో రాత్ర పత్తి కాలిపోవడం దురదృష్టకరం. కారణం ఏంటో నాకు ఇంకా తెలీదు. నష్టం అంచనా వేస్తున్నాం. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూస్తా. ఈ మార్కెట్ను ఆదర్శవంతమైన మార్కెట్గా తీర్చి దిద్దుతా. ఈ మార్కెట్ను రూ.100 కోట్ల రూపాయలు పెట్టి అభివృద్ధి చేస్తా. మార్కెట్ చుట్టుపక్కల విశాలవంతమైన రోడ్లు ఏర్పాటు చేస్తాం. మన మార్కెట్ని చూసి తెలంగాణ రాష్ట్రంలో అన్నీ మార్కెట్లు ఉండేలా చేస్తా. సీఎం రేవంత్ రెడ్డి కూడా అదే చెప్పారు. రైతులకు, వ్యాపారస్తులకు సౌకర్యంగా ఉండేలా కొత్త మార్కెట్ను నిర్మిస్తాం. పత్తి మార్కెట్ను కూడ ఆ రోజు నేనే ఏర్పాటు చేశా, ఇది కాలేజ్ స్థలం అని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మిర్చి మార్కెట్ కారణంగా చుట్టుపక్కల ప్రజలు నా మీద ఫిర్యాదులు చేస్తున్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థినిపై అత్యాచారం

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణలో మరో ఘోరం చోటు చేసుకుంది. సీఎంఆర్ కాలేజ్ ఘటన మరువకముందే ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఓ అమ్మాయి జీవితానికి రక్షణ లేకుండా పోయింది. ఓ కామాంధుడు ఇంజనీరింగ్ చదివే విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. నగరం శివారులో ఈ ఘటన చోటు చేసుకోవడంతో మరోసారి విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళ్తేరంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఇంజనీర్ కాలేజ్ హాస్టల్లో దారుణం చోటు చేసుకుంది. ఇంజనీరింగ్ విద్యార్థినిపై కాలేజ్ యజమాని డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. తెల్లవారుజామున హాస్టల్లోకి వెళ్లి బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిపై అత్యాచారం చేశాడు. తెల్లవారుజామున కావడంతో విద్యార్థినులందరూ నిద్రలో ఉన్నారు. కాగా.. ఈ ఘటనపై విద్యార్థిని అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో.. ఇబ్రహీంపట్నం పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేటీఆర్ సంచలన పోస్ట్ : సీఎం రేవంతే టార్గెట్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం) ఈడీ విచారణను ఎదుర్కోన్నారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఈడీ ముందు విచారణకు హాజరుకానున్నారు కేటీఆర్. అయితే ఈడీ విచారణకు ముందు ఫార్ములా కేసుపై మాజీ మంత్రి పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్గా సంచలన కామెంట్స్ చేశారు. ఫార్ములా-ఈని తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచ పటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. ఈ రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ- మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తడం జరిగిందని గుర్తుచేశారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవని తెలిపారు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్ను పెంపొందించడమే ఎల్లవే ళలా ముఖ్యమైన అంశంగా తాను భావిస్తానని వెల్లడించారు. ఫార్ములా - ఈ రేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపిందని చెప్పుకొచ్చారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే అమితమైన ప్రేమ ఉండాలని.. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన 46 కోట్ల రూపాయల డబ్బులు ఫార్ములా-ఈ సంస్థకు అత్యంత పారదర్శకంగా బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. కేవలం బ్యాంక్ లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉందన్నారు.

ఒక్క రూపాయి కూడా వృథా కాలేదని, ప్రతీనయా పైసాకు లెక్క ఉందని స్పష్టం చేశారు. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లనే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందని అన్నారు. ఎలాంటి తప్పు లేకున్నా కేవలం రాజకీయ వేధింపుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు, కేసులు, విచారణల పేరుతో ఈ అంశాన్ని లాగుతోందని మండిపడ్డారు.

కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుందని... ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రజలు, కోర్టులు కూడా త్వరలో తెలుసుకుంటాయన్నారు. అప్పటిదాకా న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేస్తూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రేవంత్ సర్కార్ పులి మీద సవారీ



- స్థానిక సంస్థల కోటాలో 42% రిజర్వేషన్లు పెంచాలని బీసీల డిమాండ్
- పెంచుతే అగ్రకులాల ఆగ్రహానికి గురి కావల్సి వస్తుందేమోనన్న సందేహం
- పెంచకపోతే బీసీలు తిరగబడే అవకాశం
- రిజర్వేషన్లు పెంచి ఎన్నికలకు పోయేలా సర్కార్ యోచన
- ఎవరైనా కోర్టుకు వెళితే పెంచిన రిజర్వేషన్లను అమలు చేయడం కష్టమంటున్న బీసీలు
- ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసి చట్టం చేయాలంటున్న బీసీ సంఘాలు
- దానిని కేంద్రానికి పంపి 9వ షెడ్యూల్లో చేర్చుతే న్యాయపరమైన ఇబ్బందులు ఉండవంటున్న బీసీలు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు రేవంత్ సర్కార్ కొత్త తలనొప్పిని తెప్పిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ కులాల లెక్క తేల్చి, రిజర్వేషన్లు పెంచాతామిని ఇచ్చిన హామీని అమలు చేయాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రిజర్వేషన్లు పెంచుతే అగ్రకులాలు అధికార పార్టీకి వ్యతిరేకంగా మారే అవకాశం ఉంది. రిజర్వేషన్లు పెంచకపోతే బీసీలు తిరుగుబావుటా ఎగురవేయడం ఖాయంగా మారింది. దీంతో అధికార పార్టీ ఎటూ తేల్చుకోలేక తలపట్టుకుంటుంది. గత 50 ఏళ్లకు పైగా బీసీల హక్కులు, డిమాండ్లకై రాజీలేని పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వం పై తీవ్ర వత్తిడి తెస్తున్నారు. బీసీలకు రాజ్యాధికారంలో వాటా కోసం ఆయన నిరంతరం పోరాటం చేస్తున్నారు. ఆయన స్పూర్తితో బీసీల్లో చైతన్యం పెరిగింది. ఇటీవల మాజీ ఐఏయస్ చిరంజీవులు, తీన్మార్ మల్లన్న బీసీల రాగం అందుకున్నారు. అలాగే జాజుల శ్రీనివాస్ గౌడ్, సిద్దేశ్వర్ వంటి బీసీలు కూడా తమ వంతు పాత్రను నిర్వహిస్తూ బీసీల గొంతును ప్రభుత్వానికి వినిపిస్తున్నారు. చదువుతో ఉద్యోగం, ఉద్యోగంతో అధికారం, అధికారంతో గౌరవం, గౌరవంతో కులాల ఆత్మగౌరవం పెరుగుతుందని కృష్ణయ్య చెబుతున్న సంగతి తెలిసిందే.

కాగా..స్థానిక సంస్థల కోటాలో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అందుకోసం వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలంటున్నారు. స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పీటీసీ సర్పంచ్ ఎన్నికలలో బి.సి. రాజార్వేషన్లను 42% నికి పెంచడానికి ప్రత్యేక సమావేశం జరిపి చట్టం చేయాలని కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ కూడా రాశారు. వచ్చే నెలలో ఎన్నికలు జరువుతామని ప్రభుత్వం ప్రకటించారు, ఒకవైవు ప్రభుత్వం దాదావు కులాల వారి రెక్కలు తీసింది. జనాభా ప్రకారం లెక్కలు వుంటే రిజర్వేషన్లు పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు అనేక కేసుల్లో తీర్పు చెప్పింది అలాగే ఇంకొక వైవు అసెంబ్లీలో చట్టం చేస్తే న్యాయపరమైన ఇబ్బందులు, సమస్యలు ఉండవన్నారు. అలాగే అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి షెడ్యూల్ లో పెట్టాలని సూచించారు. అలాగే చట్టబద్ధమైన బీసీ కమిషన్, ఇంకో వైవు అసెంబ్లీలో చట్టం చేస్తే న్యాయపరమై అవరోధాలు ఉండవన్నారు. అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపించి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో పెట్టాలని సూచించారు. గ్రామాలలో, స్థానిక పంస్థల ఎన్నికలపై తీవ్ర చర్చలు జరుగుతున్నాయి బి.సి. రిజ్వషన్లు పెంచుతారని బి.సి. లు ఎదురు చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో. రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు జరపాలని కృష్ణయ్య ప్రభుత్వానికి సూచించారు. రిజర్వేషన్లు పెంచుతామని ఆశలు కల్పించారు, ఇప్పుడు ప్రభుత్వం మాట తప్పుతే సహించేది లేదని కృష్ణయ్య హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వచ్చే ఫిబ్రవరి నెలాఖరుకు స్థానిక సంస్థల ఎన్నికలు జరువుతామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైవు కులగణన చేయాలని నిర్ణయం తీసుకుంది. కులగణన చేసిన తర్వాత దాని ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలి. కులగణన చేసిన తరువాత రిజర్వేషన్లు పెంచితే న్యాయపరమైన చట్ట పరమైన అవరోదలు యుండవన్నారు. గతంలో 1986లో బి.సి సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామా రావు స్పందించి బి.సి.లకు జడ్పీటీసీ, ఎంపీటీసీ మున్సిపాల్ ఎన్నికలలో 20శాతం రిజర్వేషన్లు పెట్టారు. సర్పంచ్ లకు పెట్టలేదు. బి.సి రిజర్వేషన్లు 50శాతంకు పెంచాలని, సర్పంచ్ ఎన్నికలలో కూడా బి.సి రిజర్వేషన్లు పెట్టాలని బి.సి సంక్షేమ సంఘం 6 సంవత్సరాలు వరుసగా సుదీర్ఘంగా ఉద్యమాలు చేయగా 1993లో అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి స్పందించి ఒక మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి బి.సి సంఘాలతో చర్చించి 20 శాతం నుంచి 34 శాతం పెంచుతూ రిజర్వేషన్లు పెట్టారు. అప్పటి నుంచి 2019 వరకు 34 శాతం రిజర్వేషన్లు కొనసాగాయి. సుప్రీంకోర్టు తర్వాత తీర్పు ప్రకారం 2019లో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22శాతంకు తగ్గించారు. దీనితో బీసీలకు అన్యాయం జరిగింది. అప్పటి నుంచి జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ వద్ద ధర్నాలు జరిపి అన్ని పార్టీల మీద ఒత్తిడి తేవడంతో కులగణన జరిపి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని అన్నీ పార్టీలు హామీ ఇచ్చారు. అందులో భాగమే పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారు.

### రాజ్యాంగ సవరణ చేయాలి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కాని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నా యున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు కోసం సుప్రీం కు బీఆర్ఎస్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ లకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు నెలలు పూర్తి అయినా.. ఇప్పటికీ స్పీకర్ ఎలాంటి చర్యలకు ఉపక్రమించ లేద ని సర్వోన్నత నాయ్యస్థానం దృష్టికి తీసుకెళ్లింది. కనీసం నోటీ సు కూడా ఇవ్వలేదని పిటిషన్లో పేర్కొంది.

గతంలో కేశం మేఘా చంద్ర కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పును అమలు చేయాలని బీఆ ర్ఎస్ కోరింది.

ఎమ్మెల్యేలపై ఆయా పార్టీలు ఇచ్చే పిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం ప్రకటించాలని కే శం మేఘా చంద్ర కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది.

AU SMALL FINANCE BANK

**Registered Office:** 19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
**www.aubank.in**

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **22 JAN 2025 between 11:00 AM – 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

**ADDANKI** - 24660000611828 24660000634014 24660000789972 | **AKIVIDU** - 24660000752482 24660000842273 | **AMALAPURAM** - 24660000846415 | **ANAKAPALLE** - 24660000691115 24660000737271 24660000777144 24660000835676 24660000858133 24660001630304 24660001918004 24660001986984 24660002005194 24660002107423 | **ANANTHAPUR** - 24660000734856 24660000794932 24660000797506 24660000812870 24660000854700 24660001383118 | **ATMAKUR** - 24660000861726 24660002038562 | **BADVEL** - 24660000807050 | **BHAVANIPURAM-VIJAYAWADA** - 24660000888235 | **BOBBILI** - 24660000617717 24660000640723 24660000651582 24660000702087 24660000751134 24660000768502 24660000854040 24660002095443 | **CHIRALA** - 24660000590365 24660000732120 | **CHITTOOR - CB ROAD** - 24660000580454 24660000731262 24660000759749 24660000764119 24660000834268 24660000888305 24660000888715 24660001022839 24660002103130 24660002154223 24660002159244 | **DARSI** - 24660000598611 24660000721991 24660000764879 24660000824287 24660002082397 | **DEVARAPALLI** - 24660000605790 24660000751984 24660000818659 24660000885861 24660001057693 | **ELURU** - 24660002092858 | **GANNAVARAM** - 24660000661103 24660000768832 24660000861246 24660000872545 | **GUNTAKAL** - 24660000605470 24660000722359 24660000734346 24660000810394 24660000842463 24660000896070 24660001499530 | **GUNTUR** - 24660000693002 24660000711560 24660000803557 24660000822861 24660000888955 24660001470054 24660001470264 24660001659580 24660002002320 24660002041125 | **GUNTUR RUB** - 24660000603914 | **JANGAREDDIGUDEM** - 24660000580714 24660000753560 24660000798804 24660001348115 24660001596427 24660001857687 24660002033101 24660002053433 24660002103670 | **KADAPA** - 24660000696966 | **KALYANDURG** - 24660000589738 24660000649146 24660000672112 24660000748960 24660000749558 24660000764799 24660000765757 | **KANIGIRI** - 24660002136467 | **KAVALI** - 24660000691565 24660000691845 24660000703015 24660000721651 24660000837393 24660000875890 24660001429364 24660001489729 24660002062835 | **KOVUR** - 24660000615441 24660002031664 24660002058894 | **KURNOOL** - 24660000673160 24660000788224 24660000818719 24660000889084 24660000895492 24660000953844 24660002101574 24660002123442 | **MACHILIPATNAM** - 24660000792635 | **MADANAPALLI - CTM ROAD** - 24660000734216 24660000756794 24660000862694 24660002017252 24660002151278 | **MARKAPUR** - 24660000880130 | **MURALI NAGAR-VISAKHAPATNAM** - 24660000729396 24660000825045 24660000894034 | **NANDIGAMA** - 23660002118873 | **NANDIKOTKUR** - 24660000742961 24660000854740 24660000862614 24660000885341 | **NANDYALA** - 23660002295758 24660000741063 24660000768852 24660000810794 24660000869552 24660000914508 24660001989278 24660002061177 24660002069883 24660002070940 | **NARASANNAPETA** - 24660002076749 | **NELLORE-BV NAGAR** - 24660000744067 24660000756874 24660001996044 24660002070570 24660002105206 | **NUZVID** - 24660000604942 24660000766515 24660001994628 24660002019568 24660002066218 | **ONGOLE** - 24660000673370 24660000719155 24660000766575 24660000803247 | **PALAKOLLU** - 24660000750405 24660000870149 | **PEDDAPURAM** - 24660000808608 24660000871677 24660002054761 | **PIDUGURALLA** - 24660000805624 24660000890861 24660002076859 | **PILERU** - 24660000871867 24660001637982 | **PRODDATUR** - 24660002117554 | **RAJAHMUNDRY** - 24660000871437 24660001053510 24660001354444 | **RAJAMPET** - 24660000639555 24660000639865 24660001993080 | **RAMACHANDRAPURAM** - 24660000691285 24660000780468 | **RAMANAYYAPETA-KAKINADA** - 24660000593840 24660000652470 24660000858493 24660001496925 24660002028431 | **RAZAM** - 24660000674398 24660000779781 24660000852164 24660000854990 | **SUJATHA NAGAR-ONGOLE** - 24660000620201 24660000767724 24660000864641 24660000908000 24660002041435 | **TADEPALLIGUDEM** - 24660000685217 24660000779281 24660000785849 24660000801851 24660000852824 | **TADPATRI** - 24660000604162 24660000824357 24660000855328 24660000884613 24660002031654 24660002044890 | **TANUKU** - 24660000819037 | **TIRUPATI - RC ROAD** - 24660000591344 24660000686115 24660002082687 | **TUNI** - 24660000639955 24660000695048 24660000732270 24660000816663 24660000818729 24660000844319 24660001010812 24660001254622 24660001254822 24660001281350 24660001302043 24660001649329 24660001991894 24660002030886 24660002051706 24660002059992 24660002084554 24660002162517 | **VIJAYAWADA BRANCH** - 24660000587042 24660000658679 24660000680226 24660000687754 24660000744817 24660000745175 24660000746424 24660000747062 24660000749198 24660000808478 24660000816413 24660000826594 24660001545084 24660001688994 24660001769303 24660001962749 | **VINUKONDA** - 24660002103040 24660002137475 | **VISAKHAPATNAM** - 24660000614243 24660000703795 24660000740914 24660000797156 24660000828410 24660000951747 24660001984807 | **VIZIANAGARAM** - 24660000856016 24660001008306 24660001772176 24660001980654 | **VKOTA** - 24660000675446 | **YEMMIGANUR** - 24660000654916 24660000655964 24660000671624 24660000750605 24660000758271 24660000813168 24660000883734 24660002006823 24660002010694 24660002028621 24660002114599 |

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
**Manager**
**AU Small Finance Bank Limited**

# బిజినెస్

## లాభాల్లో ముగిసిన సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. ముఖ్యంగా పవర్, మెటల్ షేర్లలో కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. చివరకు సెన్సెక్స్ 319 పాయింట్ల లాభంతో, నిఫ్టీ 23,300 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 77,319.50 (క్రితం ముగింపు 76,724.08) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ప్రధాన షేర్లలో కొనుగోళ్లతో రోజంతా లాభాల్లోనే కదలాడింది. దీంతో ఇంట్రాడేలో 77,319.50 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 318 పాయింట్ల లాభంతో 77,042.82 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 23,391.65 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 98.60 పాయింట్ల లాభంతో 23,311.80 వద్ద ముగిసింది. రిలయన్స్, ఇన్ఫోసిస్ సంస్థల త్రైమాసిక ఫలితాలు నేడు వెలువడనున్నాయి. వీటి కోసం మదుపరులు ఎదురుచూస్తున్నారు. ఫలితాల నేపథ్యంలో మార్కెట్ ముగిసే సమయానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 1.82 శాతం లాభపడగా, ఇన్ఫోసిస్ షేర్లు 1.52 శాతం నష్టపోయాయి.

సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎస్బీఐ, బాజాజ్ ఫిన్సర్వ్, భారతీ ఎయిర్టెల్, టాటా మోటార్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, మారుతీ సుజుకీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు లాభపడ్డాయి. హెచ్సీఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, హెచ్యూఎల్, ఐటీసీ, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 81.86 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,735.40 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.56 వద్ద స్థిరపడింది.

## భారత్ ఎన్సిఏపి క్రాష్ టెస్ట్లో స్కోడా కైలాక్ 5-స్టార్ రేటింగ్




ముంబయి - భారత్ న్యూ కార్ అసెస్మెంట్ ప్రోగ్రామ్ లో స్కోడా ఆటో ఇండియా మొద టి సబ్-4 మీటర్ల ఎస్యువి కైలాక్, ప్రతిష్టాత్మకమైన 5-స్టార్ భద్రతా రేటింగ్ను సాధించింది. దీనితో భారత్ న్యూ కార్ అసెస్మెంట్ ప్రోగ్రామ్పరీక్షలో పాల్గొన్న మొట్టమొదటి స్కోడా వాహనంగా కైలాక్ నిలిచి, కుషాక్ మరియు స్లావియా నెలకొల్పిన భద్రతా శ్రేష్ఠత బ్రాండ్ వారసత్వాన్ని కొనసాగిస్తోంది. స్కోడా ఆటో ఇండియా 2.0 కార్లు రెండూ పెద్దలు, పిల్లల ప్రయాణికుల రక్షణ కోసం సంబంధిత గ్లోబల్ న్యూ కార్ అసెస్మెంట్ ప్రోగ్రామ్ క్రాష్ పరీక్షలలో 5-స్టార్ భద్రతా రేటింగ్లను సాధించాయి.

స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ, "భద్రత అనేది స్కోడా జన్యువుల్లో లో అంతర్లీనంగా ఉంటుంది. అదే విధంగా, 2008 నుంచి ప్రతి స్కోడా కారు ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంలో క్రాష్-టెస్టులను ఎదుర్కొని 5-స్టార్ భద్రతా రేటింగ్లను దక్కించుకుంది. స్కోడా ఆటో భారతదేశంలో కార్ల భద్రతపై 5-స్టార్ భద్రతా-రేటెడ్ కార్ల సముదాయంతో ప్రచారానికి నాయకత్వం వహిస్తోంది. గ్లోబల్ ఎన్సిఏపిపరీక్షల కింద పెద్దలు మరియు పిల్లలకు పూర్తి 5-స్టార్లను స్కోర్ చేసిన మొదటి బ్రాండ్గా మేము నిలిచాము. ఇప్పుడు మా సరికొత్త సబ్-4-మీటర్ ఎస్యువి కైలాక్, భారత్ ఎన్సిఏపి పరీక్షలో దాని విభాగంలో చార్టలో అగ్రస్థానంలో నిలిచింది. సమగ్ర భద్రతా వ్యవస్థలతో వస్తున్న కైలాక్లో ఆరు ఎయిర్బ్యాగ్లతో సహా విస్తృత శ్రేణి యాక్టివ్ మరియు పాసివ్ భద్రతా లక్షణాలు ప్రామాణికంగా ఉన్నాయి. హాట్-స్టాంప్డ్ స్టీల్ వాడకం, రీడోన్ క్రాష్ మేనేజ్మెంట్ సిస్టమ్తో కైలాక్లో సాధ్యమైనంత ఉత్తమమైన భద్రతను నిర్ధారిస్తుంది. ఈ రేటింగ్ భారతీయ రోడ్లపై యూరోపియన్ టెక్నాలజీని ప్రజాస్వామ్యీకరించడానికి మా నిబద్ధతకు మరింత నిదర్శనం. ఇందులో కారు భద్రతకు ఏర్పాటు చేయవలసిన ఫౌండేషన్లలో ఒకటి" అని వివరించారు.

## మహా కుంభ్లో దాహాన్ని తీరుస్తున్న కోకా-కోలా




న్యూఢిల్లీ కోకా-కోలా ఇండియా 2025 ప్రపంచంలోని అతిపెద్ద సాంస్కృతిక కార్యక్ర మాలలో ఒకటైన మహా కుంభ్లో సందడి చేయడానికి సిద్ధంగా ఉంది, దాని ఐకానిక్ బ్రాండ్లు-కోకా-కోలా, థమ్స్ అప్, స్ప్రైట్, ఛార్జ్డ్, మాజా, కిన్లీ, ఫాంటా మరియు మినిట్ మెయిడ్లను ఈ కార్యక్రమానికి హాజరుకానున్న లక్షలాది మందికి అందుబాటులో ఉంచనుంది. కోకా-కోలా ఉత్పత్తులు ప్రతి 400 మీటర్లకు అందుబాటులో ఉన్నందున, సందర్శకులు తమ దాహాన్ని తీర్చుకోవడానికి దూరంగా వెళ్లాల్సిన అవసరం ఉండదని బ్రాండ్ నిర్ధారిస్తుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, భారతదేశం యొక్క గొప్ప సంస్కృతీ సంప్రదాయాలకు నివాళిగా ఎంపిక చేసిన పానీయాల కోసం కంపెనీ మహా కుంభ్ స్పెషల్ ఎడిషన్ ప్యాకేజింగ్ను విడుదల చేస్తోంది. ప్రత్యేకమైన డిజైన్లు దాని ఉత్పత్తులకు స్థానిక సాంస్కృతిక స్పర్శను అందిస్తూ, చిరస్మరణీయమైన జ్ఞాపకాలను సృష్టిస్తాయి. ఐకానిక్ విజువల్స్ మరియు ఆకర్షణీయమైన యాక్టివేషన్లతో, కోకా-కోలా ఇండియా తన కార్యక్రమాల ద్వారా అర్థవంతమైన ప్రభావాన్ని చూపుతూ, పండుగ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది.

శ్రీమతి గ్రీష్మా సింగ్, వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్, కోకా-కోలా ఇండియా మరియు సౌత్ వెస్ట్ ఆసియా మాట్లాడుతూ, "దేశం యొక్క అత్యంత ప్రసిద్ధ సాంస్కృతిక వేడుకలలో ఒకటైన మహా కుంభ్లో మిలియన్ల మందిని ఆహ్లాదపరచడంలో మేము పాలుపంచుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది. మేము మా వైవిధ్యమైన పానీయాల పోర్ట్ఫోలియోను స్థానిక ఆహారాలు మరియు రుచులతో జత చేస్తాము మరియు సందర్శించే వారందరికీ మహా కుంభ్ను మరింత గుర్తుండిపోయేలా చేయడానికి జీవితకాల లీనమయ్యే అనుభవాలను అందిస్తాము. మేము ఈవెంట్లో బహుళ కార్యక్రమాల ద్వారా సామాజిక ప్రభావాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉన్నాము, పునర్వినియోగ ప్యాకేజింగ్ యొక్క అవకాశాలను హైలైట్ చేయడంతో పాటు సామూహిక చర్యను ప్రేరేపించడానికి రీసైక్లింగ్ అవగాహనను ప్రోత్సహిస్తామన్నారు.

## అపోలో హాస్పిటల్స్ హెల్తీ హైదరాబాద్ హెల్త్ చెక్ ప్యాకేజీ




హైదరాబాద్ ప్రజలలో ప్రివెంటివ్ హెల్త్ చెక్ల గురించి అవగాహన పెంచేందుకు హెల్తీ హైదరాబాద్ హెల్త్ చెక్ను జాయింట్ ఎండి డాక్టర్ సంగీతారెడ్డి ప్రారంభించారు. ఆరోగ్య తనిఖీల స్వీకరణను మెరుగుపరచడం ద్వారా నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ ని ఎదుర్కోవడానికి అపోలో హాస్పిటల్స్ నిరంతర ప్రయత్నంలో ఇది భాగం. హెల్తీ హైదరాబాద్ హెల్త్ చెక్ అనేది రక్తం మరియు మూత్ర పని ద్వారా వ్యక్తులకు పూర్తి శరీర తనిఖీని అందించే ప్రత్యేకమైన ప్యాకేజీ. ఎక్స్-రే మరియు అల్ట్రాసోనోగ్రఫీ కూడా ప్యాకేజీలో భాగం. మహిళలకు ప్రత్యేకమైన ప్యాకేజీలో గర్భాశయ స్క్రీనింగ్ కూడా ఉంటుంది.

ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి, సతీష్ కుమార్ జాజు (బిజినెస్ సెల్ కన్వీనర్, బిజెపి), రమేష్ కుమార్ బంగ్ (చైర్మన్, మహేష్ బ్యాంక్), ప్రమోద్ కుమార్ కెడియా (సీనియర్ కౌన్సెల్ మరియు చైర్మన్, అగ్రసేన్ కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్), తదితరులు పాల్గొన్నారు.

## అనిశ్చితిలో అవకాశాలు: మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్

MOTILAL OSWAL
PRIVATE WEALTH

ముంబై : మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ ప్రకారం, కొత్త ట్రంప్ పరిపాలన విధానాలు, వాణిజ్యాన్ని ఎదుర్కోవడానికి చైనా తీసుకున్న చర్యలతో సహా అనేక ప్రపంచ మరియు దేశీయ సంఘటనల కారణంగా 2025 ప్రథమార్థంలో భారతీయ మార్కెట్లు అస్థిరంగానే ఉంటాయని అంచనా. టారిఫ్లు మరియు ఈఎంకరెన్సీలకు దాని సాధ్యమైన చిక్కులు మరియు రాబోయే ఇండియన్ యూనియన్ బడ్జెట్. ఈ సంఘటనలు సమీప కాలంలో అనిశ్చితిని సృష్టించే అవకాశం ఉంది. ఏదేమైనప్పటికీ, ఈ సంఘటనలు వెల్లడి కావడం మరియు మరింత స్పష్టత రావడంతో, సంవత్సరం చివరి భాగంలో మార్కెట్ అస్థిరత తగ్గుతుందని భావిస్తున్నారు.

GDPలో ఇటీవలి మందగమనం ఉన్నప్పటికీ, మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ దాని స్థూల ఆర్థిక స్థిరత్వం, గణనీయమైన విదేశీ మారక నిల్వలు మరియు నియంత్రిత జంట లోటు కారణంగా భారతదేశ వృద్ధిపై ఆశాజనకంగా ఉంది. ఇది Q2 FY25లో నివేదించబడిన స్వల్ప వృద్ధితో పోలిస్తే GDP వృద్ధిని మెరుగుపరుస్తుందని అంచనా వేసింది.

మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ ఎండి- సిఈఓ ఆశిష్ శంకర్ మాట్లాడుతూ, "ఈక్విటీ ఇన్వెస్ట్మెంట్దారులకు ఆదాయాల పెరుగుదల, మాక్రోలను మెరుగుపరచడం మరియు ఈక్విటీలలోకి దేశీయ ఇన్ఫ్లోల ద్వారా నడిచే ఈక్విటీ అనంతర కాలం చాలా లాభదాయకంగా ఉంది. 2024 సంవత్సరం కూడా భిన్నంగా లేదు. మిడ్ క్యాప్ మరియు స్మాల్ క్యాప్ సెగ్మెంట్ లార్జ్ క్యాప్ల కంటే మెరుగైన పనితీరును కనబరిచింది కొత్త %ఖూ% ప్రెసిడెంట్ ప్రమాణ స్వీకారం చేయడంతో దాని వాటా అనిశ్చితి. సంవత్సరాల్లో మంచి పనితీరు కనబరిచిన US మార్కెట్లు కూడా అలసిపోయినట్లు కనిపిస్తున్నాయన్నారు.

25 ఆర్థిక ఏడాది రెండో తృతీయంలో లో స్వల్ప కార్పొరేట్ ఆదాయాలు మరియు నెమ్మదిగా జిడిపి వృద్ధి తర్వాత, మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ రాబోయే ఆదాయాల సీజన్ మరియు జిడిపి వృద్ధి పథాన్ని నిశితంగా పర్యవేక్షించాలని సిఫార్సు చేస్తోంది . ఈ ట్రెండ్ రివర్స్ అవుతుందని మేము ఆశిస్తున్నాము మరియు వాల్యుయేషన్ సౌలభ్యం కారణంగా ఈ సంవత్సరం లార్జ్ క్యాప్స్ మెరుగ్గా రాణిస్తాయని ఆశిస్తున్నాము. దీర్ఘకాలికంగా, ఆర్జన వృద్ధి మరియు స్టాక్ రాబడులు కలుస్తాయి. దీనిని పరిగణనలోకి తీసుకుంటే, చాలా విభాగాలలో ఆదాయ వృద్ధి కంటే స్మాల్ క్యాప్ స్టాక్లు ముందుకు సాగినట్లు కనిపిస్తోంది. మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ ఈ ట్రెండ్ రివర్స్ అవుతుందని మరియు వాల్యుయేషన్ సౌలభ్యం కారణంగా ఈ సంవత్సరం లార్జ్ క్యాప్స్ మెరుగ్గా రాణిస్తాయని అంచనా వేస్తోంది.

## లింక్డ్ఇన్ కొత్త 'జాబ్ మ్యాచ్' ఫీచర్




వార్షిక జాబ్స్ ఆన్ ది రైజ్ జాబితాతో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉద్యోగాలపై కొత్త సాధనాలు మరియు కొత్త పరిజ్ఞానంతో ఉద్యోగ మార్కెట్ మార్పులకు అనుగుణంగా నిపుణులకు లింక్డ్ఇన్ సహాయం చేస్తోంది భారతదేశంలో ప్రస్తుతం 5 మందిలో 4 గురు (82%) నిపుణులు ఈ సంవత్సరం కొత్త ఉద్యోగం కోసం వెతకాలని యోచిస్తున్నారు, అయితే ప్రపంచంలోని అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్వర్క్ అయిన లింక్డ్ఇన్ నుండి వచ్చిన కొత్త పరిశోధన ప్రకారం, గత సంవత్సర కాలంలో ఉద్యోగ శోధన కష్టతరం అయిందని సగం కంటే ఎక్కువ మంది (55%) చెబుతున్నారు. భారతీయ హెచ్ ఆర్ నిపుణులలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది (69%) కూడా ఇదే విధంగా భావిస్తున్నారు, ఇది 2025లో నిపుణులు ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన విధానంలో మరియు ఉద్యోగం పొందాల్సిన విధానంలో అవసరమైన మార్పును సూచిస్తుంది.

2024లో ఉద్యోగార్థులు అతి నెమ్మదిగా కదిలిన లేబర్ మార్కెట్ను చూశారు , ఇక్కడ వేగం చాలా తక్కువగా ఉంది. 2025 ప్రారంభం నాటికి, 2024లో కొత్త ఉద్యోగం కోసం చూస్తున్న ప్రతి ఐదుగురిలో ఒకరు (15%) ఇప్పటికీ కొత్త అవకాశాల కోసం చూస్తున్నారు. కఠినమైన మార్కెట్ పరిస్థితుల నేపథ్యంలో , 37% మంది 2025లో ఉద్యోగం కోసం వెతకడం లేదని చెప్పారు. కానీ, ఉద్యోగ మార్కెట్ మెరుగుపడుతుందని నమ్ముతున్న 58% మందిలో కూడా విశ్వాసం పెరుగుతోంది మరియు 2025లో కొత్త ఉద్యోగం పొందుతామని ఆశావాదంతో వున్నారు.

చాలా మంది నిపుణులు వీలైనన్ని ఎక్కువ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు, కానీ ఈ వ్యూహం ప్రభావవంతంగా లేదు. వాస్తవానికి, ఉద్యోగార్థులలో 49% మంది గతంలో కంటే ఎక్కువ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు, కానీ ప్రతి స్పందనలు తక్కువగా వింటున్నారు. నియామకదారులు కూడా ఈ ప్రక్రియను మరింత సవాలుగా భావిస్తున్నారు. హెచ్ఆర్ నిపుణులలో నాలుగింట ఒక వంతు (27%) మంది రోజుకు 3-5 గంటలకు పైగా దరఖాస్తులను సమీక్షిస్తారు మరియు 55% మంది తాము స్వీకరించే ఉద్యోగ దరఖాస్తులలో సగం కంటే తక్కువ అన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని అంటున్నారు.

కెరీర్ నిపుణులు మరియు లింక్డ్ఇన్ ఇండియా సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నీరజిత బెనర్జీ మాట్లాడుతూ "జాబ్ మార్కెట్ కఠినంగా ఉంది , కానీ భారతీయులు తమ ఉద్యోగ శోధన పరంగా మరింత ఆలోచనాత్మక విధానాన్ని తీసుకోవడానికి ఇది ఒక జ్ఞాపిక. సరైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం చాలా ముఖ్యం, అలాగే మీ లింక్డ్ఇన్ ప్రొఫైల్ను నవీకరించడం , మీ నైపుణ్యాలకు నిజంగా సరిపోయే ఉద్యోగ విధులపై దృష్టి పెట్టడం కూడా అంతే ముఖ్యం. మరింత వ్యూహాత్మకంగా మరియు ఉద్దేశపూర్వకంగా ఉండటం వల్ల సవాలుతో కూడిన ఉద్యోగ మార్కెట్లో కూడా మీకు కొత్త అవకాశాలు మరియు అర్థవంతమైన కెరీర్ వృద్ధి లభిస్తుంది"అని అన్నారు.

## ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ జర్మనీ 2025




ఫ్రాంక్ఫర్ట్ : ఠాగూర్ సెంటర్ సహకారంతో బెర్లిన్లోని భారత రాయబార కార్యాలయం జనవరి 10 నుండి 12 వరకు జర్మనీలో ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ను నిర్వహించింది. ఈ ఎడిషన్లో 10 కంటే ఎక్కువ భాషల్లో 20కి పైగా చిత్రాల 40 ప్రదర్శనలు జరిగాయి, ఆకర్షణీయంగా ఉన్నాయి ఫ్రాంక్ఫర్ట్, హాంబర్గ్, మ్యూనిచ్ మరియు బెర్లిన్తో సహా పలు నగరాల్లోని ప్రేక్షకులు.బెర్లిన్లో గాలా సాయంత్రం ప్రారంభమైన ది మెహతా బాయ్స్ ప్రీమియర్తో పం డుగ మంత్రముగ్ధమైన నోట్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు, నటీనటులు, శేఖర్ కపూర్, బొమన్ ఇరానీ, అపర్శక్తి ఖురానా, పూజా సరూప్, అవినాష్ తివారీ, రాహుల్ చిట్టెల్లా, కను బెహ్ల్, లక్ష్మీప్రియా దేవి , అతుల్ సబర్వాల్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. ప్రధాన చిత్రాలలో జాతీయ అవార్డు గెలుచుకున్న గుల్మోహర్ మరియు మనోజ్ బాజ్పేయి నటించిన డెస్పాచ్ ఉన్నాయి. రాయబారి అజిత్ గుప్తే మరియు శ్రీమతి ప్రీతి గుప్తే భారతదేశం మరియు జర్మన్ ప్రముఖులను గ్రాండ్ ఈవెంట్కు స్వాగతించారు.

బెర్లిన్లోని పాట్స్డామర్ ప్లాట్జ్లోని సినిమాక్స్ఎక్స్తో సహా స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ వేదికలలో ప్రదర్శనలు జరిగాయి. పండుగ యొక్క ముఖ్యాంశాలలో పోస్ట్-స్క్రీనింగ్ %ుడూా% సెషన్లు ఉన్నాయి. బెర్లిన్లోని ఇండియన్ ఎంబసీ సెకండ్ సెక్రటరీ మైత్రేయి నాయుడు మోడరేట్ చేసిన చర్చలో డెస్పాచ్ డైరెక్టర్ కను బెహ్ల్ ప్రేక్షకులతో నిమగ్నమయ్యారు. అదనంగా, ప్రముఖ చిత్రనిర్మాత శేఖర్ కపూర్ తన క్లాసిక్ చిత్రం మసూమ్ ప్రదర్శన తర్వాత అంతర్దృష్టితో కూడిన ప్రశ్న-జవాబు సెషన్ను నిర్వహించారు.బెర్లిన్లోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లో తమ ఉత్సాహాన్ని పంచుకుంది, "ఐఐఎఫ్ జర్మనీకి అద్భుతమైన స్పందన వచ్చింది, 5,000o వీక్షకులు పూర్తిగా విక్రయించబడిన ప్రదర్శనలకు హాజరయ్యారు." 'ది సబర్మతి రిపోర్ట్' మరియు 'మాసూమ్' యొక్క ఎన్కోర్ ప్రెజెంటేషన్లతో పాటు ముగింపు చిత్రం 'గుల్మోహర్' ప్రదర్శనలతో పండుగ ముగిసింది. 'గుల్మోహర్' దర్శకుడు రాహుల్ చిట్టెల్లా మరియు ప్రముఖ శేఖర్ కపూర్తో ప్రేక్షకులు ఆహ్లాదకరమైన ప్రశ్నోత్తరాలు కూడా నిర్వహించారు.

కళ మరియు సినిమా యొక్క సార్వత్రిక భాష ద్వారా దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం, సాంస్కృతిక మార్పిడిని ప్రారంభించడంలో ఇలాంటి సంఘటనలు కీలక పాత్ర పోషిస్తాయి. ఉత్సాహంగా పాల్గొని మద్దతు ఇచ్చినందుకు జర్మన్ ప్రేక్షకులకు భారత రాయబార కార్యాలయం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

## కర్మయోగి రిక్రూట్ మెంట్ డ్రైవ్ను ప్రారంభించిన ట్రైడెంట్ గ్రూప్



ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన సంస్థగా గుర్తింపు పొందిన ట్రైడెంట్ గ్రూప్.. ఇప్పుడు భారతదేశం అంతటా 3000 మంది నైపుణ్యం కలిగిన వ్యక్తులను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా భారతదేశం మెంత్తం కర్మయోగి రిక్రూట్ మెంట్ డ్రైవ్ ని మొదలుపెట్టింది. సమాజ అభివృద్ధికి ట్రైడెంట్ గ్రూప్ ఎప్పుడూ ముందుటుంది. అందులో భాగంగానే ఇప్పటికే ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించింది. ఇప్పుడు ఈ కర్మయోగి రిక్రూట్ మెంట్ డ్రైవ్ ద్వారా... సాధికారత కలిగిన సమాజాన్ని నిర్మించడానికి మరియు దేశం యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధికి దోహదపడటానికి తనకున్న నిబద్ధతను మరోసారి చాటిచెప్పినట్లు అయ్యింది.ఈ రిక్రూట్ మెంట్ డ్రైవ్... మధ్యప్రదేశ్ (బుధ్ని) మరియు పంజాబ్ (ధౌలా మరియు సంఘేరా) లపై ప్రధానంగా దృష్టి సారిస్తుంది. అన్నింటికి మించి మహిళా అభ్యర్థులు మరియు క్రీడా నేపథ్యాల నుండి వచ్చిన అభ్యర్థులపై దృష్టి పెడుతుంది. 3,000o వ్యక్తులకు ఉపాధి కల్పించడం ద్వారా, ట్రైడెంట్ గ్రూప్ పరోక్షంగా 15,000 మంది కుటుంబ సభ్యులకు ప్రయోజనం చేకూరుస్తుంది. తద్వారా ప్రజల జీవన నాణ్యతను మెరుగుర్చి జాతీయ %+ణూ% మరింతగా పెరిగేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ కార్యక్రమం నైపుణ్య అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది, మహిళా సభ్యులకు సాధికారత కల్పిస్తుంది మరియు విలువైన పన్ను ఆదాయాన్ని సృష్టిస్తుంది.

ఈ సందర్భంగా రిక్రూట్మెంట్ డ్రైవ్ గురించి సీహెచ్ఆర్ వో ట్రైడెంట్ గ్రూప్ శ్రీ పూజా లూత్రా మాట్లాడుతూ, "కర్మయోగి రిక్రూట్మెంట్ డ్రైవ్ ద్వారా వేలాది మందికి పని అవకాశాలను సృష్టించాలనే మా దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది. అదే సమయంలో మేము సేవలందిస్తున్న కమ్యూనిటీలను సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. ఈ కార్యక్రమం మా శ్రామిక శక్తిని బలోపేతం చేయడమే కాకుండా, వ్యక్తులను శక్తివంతం చేయడం మరియు వారు అభివృద్ధి చెందడానికి అవకాశాలను అందించడం ద్వారా దేశ నిర్మాణానికి - వికసిత్ భారత్ వైపు దోహదపడుతుంది." అని అన్నారు.

రిక్రూట్ మెంట్ ప్రక్రియలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్, దరఖాస్తు సమర్పణ, ఆప్టిట్యూడ్ అంచనా మరియు నైపుణ్య మూల్యాంకనాలు ఉంటాయి. విజయవంతమైన అభ్యర్థులు ట్రైడెంట్ గ్రూప్ యొక్క ఆపరేషన్స్, ఇంజనీరింగ్, నిర్వహణ మరియు పరిపాలనతో సహా వివిధ విభాగాలలో జాయిన్ అవుతారు. 8 గంటల పనిదినం కోసం నెలకు రూ. 50,000 ప్రారంభ జీతం అందిస్తా. ఇది గౌరవప్రదమైన వేతనాలు మరియు మెరుగైన పని-జీవిత సమతుల్యతను నిర్ధారిస్తుంది.

ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్తో, ట్రైడెంట్ గ్రూప్ తాను సేవలందిస్తున్న కమ్యూనిటీలపై సానుకూల ప్రభావాన్ని సృష్టించడానికి తన అంకితభావాన్ని మరోసారి చాటిచెప్పినట్లు అయ్యింది.

## అమేజాన్ గ్రేట్ రిపబ్లిక్ సేల్




బెంగళూరు : కొత్త సంవత్సరం అమేజాన్ బిజినెస్ కస్టమర్ల కోసం మరిన్ని ఆదాలు తెచ్చింది! అమేజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ లో, వ్యాపారాలు మరియు కార్పొరేట్ కస్టమర్లు ల్యాప్ టాప్స్, హెడ్ ఫోన్స్, రూమ్ హీటర్స్, కిచెన్ ఉపకరణాలు సహా విస్తృత శ్రేణి ఉత్పత్తులలో అతుల్యమైన డీల్స్ పొందగలరు. %దీ2దీ% కస్టమర్లు యాపిల్, ఏసర్, %ూాఖూ%, డెల్, హెచ్ పి, లెనోవో, అమేజాన్ బేసిక్స్, బోట్, బౌల్ట్, ఫైర్-బోల్ట్, జేబిఎల్, నోయిస్, శామ్ సంగ్, సోనీ, గ్జియోమి, జిబ్రోనిక్స్, మరియు ఇంకా ఎన్నో బ్రాండ్స్ పైన ప్రముఖ డీల్స్ ను కూడా పొందగలరు.

అమేజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ ప్రధానాంశాల్లో ఇవి భాగంగా ఉన్నాయి:

- 1000 కొత్త ఉత్పత్తి విడుదలలు
- స్మార్ట్ వాచీలు, స్పీకర్లు, మరియు ఆఫీస్ ఫర్నిచర్ పై 70% వరకు తగ్గింపు
- హెడ్ ఫోన్స్ పై 60% వరకు తగ్గింపు
- ల్యాప్ టాప్స్ మరియు టాబ్లెట్స్ పై 50% వరకు తగ్గింపు
- రూమ్ హీటర్ల పై 70% వరకు రెండు లేదా మూడు పై అదనంగా 7% తగ్గింపు, మరియు ఎలక్ట్రిక్ కెటల్స్ మరియు వాటర్ బాటిల్స్ పై 50% వరకు తగ్గింపు మరియు రెండు లేదా అంతకంటే ఎక్కువ పై అదనంగా 9% తగ్గింపుతో లభ్యం

### సెన్హైజర్ ఆడియో ఉత్పత్తులపై 50% వరకు తగ్గింపు



ఆడియో టెక్నాలజీలో అగ్రగామిగా ఉన్న సెన్హైజర్ తన ప్రీమియం ఉత్పత్తుల శ్రేణిపై రిపబ్లిక్ డే సేల్ 2025 సందర్భంగా ప్రైమ్ మరియు నాన్-ప్రైమ్ మెంబర్లతో సహా వినియోగదారులందరికీ జనవరి 13 నుండి అద్భుతమైన డీల్లను అందిస్తోంది. ప్రైమ్ మెంబర్లు ఈ ఆఫర్లకు ముందస్తు యాక్సెస్ను పొందగలరు, పోడ్కాస్టింగ్ కోసం ప్రొఫైల్ స్ట్రీమింగ్ సెట్ (బూమ్ ఆర్మ్తో) యుఎస్బి మైక్రోఫోన్, హెచ్డి 490 ప్రో ఓపెన్-బ్యాక్ స్టూడియో హెడ్ఫోన్లతో సహా సెన్హైజర్ యొక్క టాప్-రేటెడ్ ఉత్పత్తులపై ఎంపిక చేసిన బ్యాంక్ కార్డ్లతో 24 నెలల వరకు నో కాస్ట్ఈఎంఐ మరియు అదనపు డిస్కౌంట్లను పొందండి


## అసిస్టెడ్ లివింగ్లోకి స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్



హైదరాబాద్ : ప్రముఖ ఇంటిగ్రేటెడ్ బయోఫిలిక్ రియల్ ఎస్టేట్ డెవల పర్ అయిన స్టోన్క్రాఫ్ట్ గ్రూప్, హైద రాబాద్లో తమ మొదటి లగ్జరీ/ప్రీ మియం అసిస్టెడ్ లివింగ్ ప్రాజెక్ట్తో అసిస్టెడ్ లివింగ్ (సీనియర్ లివింగ్) విభాగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటిం చింది. ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్లో అతిపెద్ద అత్యంత విలాసవంతమైన/ప్రీమియం సీనియర్ లివింగ్ ప్రాజెక్ట్గా నిలువనుంది . హైదరాబాదులోని యాదగిరిగుట్టలో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఈ ప్రాజెక్ట్ సీనియర్ సిటిజన్లకు సకల సౌకర్యాలు అందించనుంది. ఎయిమ్స్ తో సహా ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలు మరియు ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యత కారణంగా యాదగిరిగుట్ట ఈ ప్రాజెక్ట్ కోసం జాగ్రత్తగా ఎంపిక చేయబడింది. హైదరాబాద్, చుట్టు పక్కల సీనియర్ లివింగ్ కోసం ప్రత్యేకంగా సహాయక వాతావరణాన్ని అందిస్తుంది.

స్టోన్క్రాఫ్ట్ గ్రూప్ వ్యవస్థాపకుడు %ు% మేనేజింగ్ డైరెక్టర్ కీర్తి చిలుకూరి మాట్లాడుతూ, " మన సీనియర్ జనాభా యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ప్రీమియం, మేనేజ్డ్ లివింగ్ సొల్యూషన్లను పరిచయం చేయడం ద్వారా సీనియర్ లివింగ్ను పునర్నిర్వచించడమే ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష్యంగా పెట్టుకున్నాము. హైదరాబాద్ యొక్క అసాధారణమైన వాతావరణం, కనెక్టివిటీ మరియు సమగ్ర సంస్కృతి మా మొదటి సహాయక జీవన వెంచర్కు సరైన ప్రదేశంగా మారాయి" అని అన్నారు.

## ఆర్డిబి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సౌర ప్రాజెక్టుల ఒప్పందాలు




హైదరాబాద్ : ఆర్డిబి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ లిమిటెడ్ నిర్మాణం మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రముఖ సంస్థగా ఎదుగుతున్న ఈ కంపెనీ తాజాగా రెండు లెటర్ ఆఫ్ అవార్డ్స్ ద్వారా సౌర ప్రాజెక్టులపై ఈపీసీ మరియు ఓ అండ్ ఎం ఒప్పందాలను గెలుచుకుంది.మొదటి ఒప్పందం: జార ండ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని డీవీసీ పరిపాలనా ప్రాంతంలోని వివిధ భవనాల పైకప్పులపై సుమారు 10 మెగావాట్ల సామర్థ్యంతో "గ్రిడ్ కనెక్టెడ్ రూఫ్ టాప్ సౌర శక్తి ప్లాంట్ల" కోసం ప్లాంట్, పరికరాల సరఫరా మరియు తప్పనిసరి విడిభాగాల సరఫరా. ఈ ఒప్పందం విలువ రూ. 4.28 కోట్లు.

రెండవ ఒప్పందం: పైకప్పు సౌర ప్లాంట్ల నిర్వహణ కోసం 5 సంవత్సరాల పాటు సమగ్ర ఆపరేషన్ %ు% నిర్వహణ సేవలను అందించడం. ఇందులో పరికరాల బదలింపు, బీమా, అవసరమైన విడిభాగాల నిల్వ, మరమ్మతులు మొదలైనవి ఉన్నాయి. ఈ ఒప్పందం విలువ రూ. 7.52 కోట్లు.

కోల్కతాలో ప్రధాన కార్యాలయం కలిగి ఉన్న ఆర్డిబి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో మజబుత్ ఉనికిని ప్రదర్శిస్తోంది. ప్రమాణంతో గుర్తింపు పొందిన ఈ సంస్థ, కస్టమర్ సంతృప్తిని లక్ష్యంగా పెట్టుకుని సమయానుసారంగా ప్రాజెక్టులను పూర్తి చేస్తోంది. ఆర్డిబి గ్రూప్, నాలుగు దశాబ్దాల అనుభవంతో, కొత్త అవకాశాలను గుర్తించి, సామాజిక బాధ్యతతో దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.

# ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగా భారత్

న్యూఢిల్లీ, జనవరి 16: పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ) జనవరి 15 నాటికి దాదాపు 1.59 లక్షలకు పైగా స్టార్టప్లను గుర్తించిందని, దీంతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్గా ఏర్పడినట్లు కేంద్ర ప్రభుత్వం బుధవారం (జనవరి 15) తెలిపింది. 2016 నుంచి 2024 అక్టోబరు 31 వరకు దేశ యువతకు 16.6 లక్షలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించినట్లు వెల్లడించింది.

ఇవి నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు గణనీయంగా దోహదపడ్డాయని పేర్కొంది. వీటిల్లో ఐటీ సర్వీసెస్ ఇండస్ట్రీ 2.04 లక్షల ఉద్యోగాలతో అగ్రగామిగా కొనసాగుతుంది. ఆ తర్వాత 1.47 లక్షల ఉద్యోగాలతో హెల్త్కేర్ అండ్ లైఫ్సైన్స్, దాదాపు 94 వేల ఉద్యోగాలతో ప్రొఫెషనల్ అండ్ కమర్షియల్ సర్వీస్లు తర్వాత స్థానాల్లో ఉన్నట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

2016, జనవరి 16న భారత్లో ప్రారంభమైన 'స్టార్టప్ ఇండియా' నేటితో తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా గుర్తు చేసింది. 2016లో ప్రారంభమైన స్టార్టప్ ఇండియా దేశంలోనే ఒక పరివర్తనాత్మక ప్రయాణమని కొనియాడింది. అందుకే జనవరి 16వ తేదీని 'నేషనల్ స్టార్టప్ డే'గా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. బెంగళూరు, హైదరాబాద్, ముంబై, ఢిల్లీ-ఎన్సిఆర్ వంటి ప్రధాన కేంద్రాలు స్టార్టప్ ఇండస్ట్రీలో ముందంజలో ఉన్నాయి. అయితే చిన్న నగరాలు దేశం వ్యవస్థాపక ఊపందుకోవడానికి ఎక్కువగా దోహదపడ్డాయని పేర్కొంది. ఫిన్టెక్, ఎడ్టెక్, హెల్త్-టెక్, ఇ-కామర్స్లోని స్టార్టప్లు స్థానిక సవాళ్లను అధిగమించి ప్రపంచ గుర్తింపును పొందినట్లు పేర్కొంది.

డిపిఐఐటి గుర్తింపు పొందిన స్టార్టప్ల సంఖ్య 2016లో 500 ఉండగా 2025 జనవరి 15 నాటికి వాటి సంఖ్య అనూహ్యంగా 1,59,157కి పెరిగినట్లు తెలిపింది. గతేడాది అక్టోబర్ 31 నాటికి గుర్తింపు పొందిన దాదాపు 73,151 స్టార్టప్లలో మహిళా డైరెక్టర్లు ఉన్నారని, ఇది దేశంలో మహిళా పారిశ్రామికవేత్తల పురోగతిని వెల్లడిస్తుందని కేంద్ర మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది.




# ఇస్రో మరో ఘనత.. అంతరిక్షంలో స్పేడెక్స్ డాకింగ్ సక్సెస్..!

### తాజా ప్రయోగంతో అగ్రరాజ్యాల సరసన భారత్

న్యూఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. ఈమేరకు స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఇస్రో గురువారం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. గత డిసెంబరు 30న తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్సెంటర్ (షార్)లో నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 (పీఎస్ఎల్వీ)లో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్-1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్-1ఎ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తర్వాత వీటి డాకింగ్ కోసం మూడుసార్లు ప్రయత్నించగా.. పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది




శాటిలైట్లను ప్రయోగించిన పిక్సల్, దిగంతర చివరకు గురువారం వీటి అనుసంధాన ప్రక్రియను చేపట్టారు. ఈక్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకొచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్ ను మొదలుపెట్టారు. ఇది విజయవంతమైనట్లు ఇస్రో తమ పోస్టో రాసుకొచ్చింది. దీనికోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. తాజా ప్రయోగంతో ఈతరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది.

# ప్రచారంలో 'ఏఐ'.. పార్టీలకు ఈసీ అడ్వైజరీ

### కంటెంట్ క్రియేట్ చేస్తున్న పార్టీలకు కీలక సూచనలు

దిల్లీ: ప్రస్తుతం అన్ని రంగాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం కీలకంగా మారుతోంది. ఎన్నికల ప్రచారంలో కూడా ఆయా పార్టీలు దీన్ని వినియోగిస్తున్నాయి. కొన్నిసార్లు పార్టీలు సృష్టించే తప్పుడు కంటెంట్ ఓటర్ల అభిప్రాయాలను మార్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ (ఈసీ) అప్రమత్తం అయింది. ఈక్రమంలోనే అన్ని పార్టీలకు అడ్వైజరీ జారీ చేసింది. ఎన్నికల ప్రచారంలో ఏఐని వినియోగిస్తున్న పార్టీలు.. వారు సృష్టించే కంటెంట్ పారదర్శకంగా ఉండాలని ఈసీ సూచించింది. అంతేకాకుండా.. అభ్యర్థులు వాటిపై జవాబుదారీతనంతో వ్యవహరించాలని అడ్వైజరీలో పేర్కొంది. ఈ టెక్నాలజీ ద్వారా క్రియేట్ చేసిన ఆడియో, వీడియోలు, చిత్రాలపై ఏఐ జనరేటెడ్, సింథటిక్ కంటెంట్ వంటి సంకేతాలను లేబుల్ చేయాలి. ప్రచార ప్రకటనలను వ్యాప్తి చేసే సమయంలో సింథటిక్ కంటెంట్ వినియోగించినా దానికి డిస్క్లైమర్స్ ఇవ్వాల్సిఉంటుంది.

కాగా.. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీలు ఏఐని వినియోగిస్తున్నాయి. దీనిలో నకిలీ కంటెంట్ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. దీనివల్ల కలిగే నష్టాల గురించి ఇటీవల ఎన్నికల కమిషనర్ రాజీవ్కుమార్ కూడా హెచ్చరించారు. నకిలీ కంటెంట్, తప్పుడు సమాచారం ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసే అవకాశం ఉందన్నారు.



**సైఫ్కి భద్రత లేకపోతే..ఘటనపై మండిపడుతున్న ప్రతిపక్షాలు**

ఎన్నికల వేళ బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు కీలక నిర్ణయం తీసుకున్న ఈసీ కొత్త నిబంధనలతో అడ్వైజరీ జారీ చేసింది. అయితే.. సోషల్ మీడియా ప్లాట్ఫామ్లు వేదికగా నైతికత, బాధ్యతయుతంగా నడుచుకోవాలని గతేడాది జరిగిన లోక్సభ ఎన్నికల సమయంలోనూ ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది.

# 8వ వేతన సంఘం ఏర్పాటు కు కేంద్రం సై!

**త్వరలోనే 8వ వేతన సంఘం చైర్మెన్ ను నియామకం**

**ఉద్యోగులకు పెరగనున్న భారీగా పెరగనున్న జీతాలు..**

**కనీస మూల వేతనం రూ.18000గా ఉండే అవకాశం**

**ప్రస్తుతం ఉన్నపెన్షన్ రూ.9000 నుండి రూ.25,740కి పెరిగే అవకాశం**

**కేంద్ర కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్**



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోడీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 8వ పే కమిషన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ ఆధ్వర్యం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా ఇస్రోలో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటు కు కేంద్రం ఆమోదం తెలిపింది. దాదాపు రూ. 3, 985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. రోదసిలోకి మానవుడిని పంపే ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా గుడ్ న్యూస్ చెప్పింది కేంద్రం. త్వరలోనే 8వ వేతన సంఘం చైర్మెన్ ను నియమించనున్నట్లు వెల్లడించింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 8వ వేతన సంఘం అమల్లోకి రానున్నట్లు తెలిపింది. ఈ వేతన సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తే ఉద్యోగుల జీతాలు భారీగా పెరగనున్నాయి. తాజా కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలను మీడియాకు వివరించారు. ఇక 8వ వేతన సంఘం సిఫార్సులు అమల్లోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు భారీగా పెరగనున్నాయి. తాజా పే కమిషన్ ప్రకారం ఫిట్ మెంట్ ఫ్యాక్టర్ కనీసం 2.86 శాతంగా నిర్ణయించబడే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఇదే జరిగితే బేసిక్ సాలరీ రూ. 51,480కి చేరే అవకాశం ఉంటుంది. కనీస మూల వేతనం రూ. 18000గా ఉండనుంది. దీనితో పాటు, పెన్షనర్లు కూడా ఇదే రకమైన బెనిఫిట్స్ పొందే అవకాశం ఉంది. కనీస పెన్షన్ ప్రస్తుతం ఉన్న రూ. 9000 నుండి రూ. 25,740కి పెరిగే అవకాశం ఉంటుంది. 2016లో 7వ వేతన సంఘం అమల్లోకి వచ్చింది. అప్పట్లో పే బ్యాండ్స్, గ్రేడ్ పే స్థానంలో సింప్లిఫైడ్ పే మ్యాట్రిక్ అమలులోకి తీసుకొచ్చారు. కనీస వేతనం నెలకు రూ. 18 వేలుగా నిర్ణయించారు. కేబినెట్ సెక్రటరీ స్థాయికి అధికారికి ఎక్కువలో ఎక్కువగా రూ. 2.50 లక్షల వేతనం నిర్ణయించారు. బేసిక్ పే మీద 2.57 రెట్లు ఫిట్ మెంట్ ఫ్యాక్టర్ ఇస్తున్నారు. గ్రాట్యుటీ పరిమితి రూ. 20 లక్షల నుంచి రూ. 25 లక్షలకు రీసెంట్ గానే పెంచారు. ద్రవ్యోల్బణం ఇండెక్స్ ఆధారంగా డీఏ అమలు చేస్తున్నారు. ప్రస్తుతం డీఏ 53 శాతంగా ఉంది.

# ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ..

**15 నెలల్లో దాదాపు 50,000 మరణాలు**

**ఇరు పక్షాలు ఖైదీలను విడుదలకు ఒప్పందం**

**గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలను ఉపసంహరణ**

**సహాయక చర్యలకు ఆటంకం కలిగించరాదని నిర్ణయం**

గాజా : జనవరి 19 నుంచి కాల్పుల విరమణ అమల్లోకి రావచ్చని సమాచారం. తొలుత ఆరు వారాల పాటు కాల్పుల విరమణ కొనసాగనుంది. గత 15 నెలల్లో జరిగిన యుద్ధంలో దాదాపు 50,000 మంది పాలస్తీనియన్లు, ఇజ్రాయెలీలు మరణించారు.దాదాపు 15 నెలలు గడిచాయి. దాదాపు 50 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. కానీ ఎట్టకేలకు గాజాలో కాల్పుల విరమణ కుదిరింది. ఖతార్ లోని దోహాలో 96 గంటల చర్చల అనంతరం ఇజ్రాయెల్, హమాస్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. జనవరి 19 నుంచి కాల్పుల విరమణ అమల్లోకి రావచ్చని సమాచారం. తొలుత ఆరు వారాల పాటు కాల్పుల విరమణ కొనసాగనుంది.

కాల్పుల విరమణ సమయంలో ఇరు పక్షాలు ఖైదీలను విడుదల చేయనున్నాయి. మరోవైపు అపహరణకు గురైన వారిని కూడా హమాస్ విడుదల చేయనుంది. మరోవైపు పౌరులు నివసిస్తున్న




గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలను ఉపసంహరించుకోనుంది. మరోవైపు ఇజ్రాయెల్ మాత్రం సహాయక చర్యలకు ఆటంకం కలిగించదు. గాజాలో ఇప్పటికీ 100 మంది ఇజ్రాయెల్ ఖైదీలు హమాస్ వద్ద ఉన్నారు. అయితే వీరిలో కొందరు చనిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు.

2023 అక్టోబర్ 7న హమాస్ మిలిటెంట్ గ్రూప్ అకస్మాత్తుగా గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్లోకి ప్రవేశించి దాడి చేసింది. ఇజ్రాయెల్ పౌరులను విచక్షణారహితంగా హత్య చేశారు. పలువురు ఇజ్రాయెలీలను కిడ్నాప్ చేశారు. ఈ సందర్భంగా లెబనాన్ నుంచి కూడా ఇజ్రాయెల్ పై దాడులు జరిగాయి. ఇరాన్ మద్దతు గల హిజ్బుల్లా గ్రూప్ లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ పై దాడి చేసిందని ఆరోపించారు. ఇజ్రాయెల్ కూడా స్పందించింది.

ఇంతలో ఇజ్రాయెల్ సైన్యం గాజాలోకి ప్రవేశించి హమాస్ను వెంబడించింది. వీటన్నింటి మధ్య ఇరాన్ కూడా ఇజ్రాయెల్ పై క్షిపణి దాడులు చేసింది. గత 15 నెలల్లో ఇజ్రాయెల్ దాడుల్లో దాదాపు 46,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. గాజాలో మరణించిన పిల్లల సంఖ్య 13,319. లక్షా 10 వేల 265 మంది గాయపడ్డారు. గాజాలో దాదాపు 1.9 మిలియన్ల మంది నిరాశ్రయులయ్యారు.

హమాస్ దాడుల్లో దాదాపు 2,000 మంది ఇజ్రాయెలీలు మరణించారు. వీరిలో 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్లో దాదాపు 1,200 మంది చనిపోయారు. గాజాలో 251 మందిని బందీలుగా పట్టుకున్నారు. ఇంకా 101 మంది ఖైదీలు ఉన్నారు. వివిధ నివేదికల ప్రకారం ఇందులో 37 మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు.


# బ్రిటన్ లో వైరల్ అవుతున్న కొత్త వ్యాధి..

**మొబైల్ రింగ్ అయిన వెంటనే పెరుగుతున్న ప్రజల హార్ట్ బీట్**

**సెల్ రింగ్ అవుతుందంటే భయపడుతున్న యువకులు**

**25 లక్షలకు పైగా టెలిఫోబియా తో బాధపడుతున్నారని నిర్ధారణ**

**ఈ భయాన్ని తొలగించడానికి ఒక కోర్సు ప్రారంభించిన సర్కారు**



వాషింగ్టన్ : మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ శరీరంలో ఓ భాగంగా మారిపోయింది. అది లేకుండా కనీసం ఓ ఐదు నిమిషాలు కూడా గడవదు. ఛార్జింగ్ అయిపోతే ప్రాణం ఆగినంత పని అవుతుంది. దాని పేరు వినగానే అందరికీ ఒక రకమైన ఉపశమనం కలుగుతుంది. మొబైల్ సహాయంతో ఈ రోజుల్లో చాలా పనులు చాలా [illegible] జరుగుతున్నాయి. నేటి కాలంలో మన దైనందిన జీవితం మొబైల్ ఫోన్లపై ఆధారపడి ఉంది. దీని ద్వారా ట్రాన్సాక్షన్లు, షాపింగ్, ఇతర పనులను ఇంట్లో కూర్చొనే పూర్తి చేస్తున్నాము మొబైల్ ఫోన్ ప్రజల జీవితాలను ఎంత సులభతరం చేసిందో, అంతే సమస్యలను కూడా సృష్టించింది.

ఇందులో అతిపెద్ద వ్యసనం మొబైల్ ఫోన్ వాడడం. కానీ నేటి కాలంలో మొబైల్ రింగ్ అయిన వెంటనే ప్రజలు భయపడిపోతారంటే మీరు నమ్ముతారా? కాదా ? కానీ బ్రిటన్లో మొబైల్ ఫోన్ రింగ్ అవుతుందంటె దాని శబ్దం విని భయపడే యువకులు 25 లక్షలకు పైగా ఉన్నారు. ఏం ఆశ్చర్యపోతున్నారా.. అవును ఈ వ్యాధిని కాల్ ఆందోళన లేదా టెలిఫోబియా అంటారు. ఈ భయాన్ని తొలగించడానికి ఒక కోర్సు ప్రారంభించారు.

**టెలి-ఫోబియాతో బాధపడుతున్న లక్షలాది మంది :** టెలిఫోబియా వ్యాధి ప్రాథమికంగా ఒత్తిడి లక్షణం. దీనిలో ఎవరితోనూ మాట్లాడాలని అనిపించదు. ఫోన్ వస్తే కాల్స్ తీయాలని కూడా అనిపించదు. ఈ ఒత్తిడి కారణంగా ప్రజలు నిశ్శబ్దంగా ఉంటారు. వారి ప్రశాంత స్వభావం కారణంగా మొబైల్ ఫోన్ మోగితేనే వాళ్లు భయంతో వణికిపోతారు. నేడు లక్షలాది మంది ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.

**టెలిఫోబియాకు ఎలా చికిత్స చేస్తారు? :** టెలిఫోబియా వ్యాధి చికిత్స ఇప్పుడు ప్రారంభించబడింది. దీని కోసం కోచింగ్ తరగతులు యూకేలోని నాటింగ్హామ్ కళాశాలలో నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ఫోన్ కాల్ వచ్చినప్పుడు వారు ఎలా మాట్లాడాలో తరగతిలో నేర్పిస్తున్నారు. ఇది అతని ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోంది. దీంతో వారు టెలిఫోబియా నుండి కోలుకుంటున్నారు. దీనితో పాటు ప్రజలతో మాట్లాడటానికి వారికి అవగాహన కల్పిస్తున్నారు. దీనితో పాటు, టెలిఫోబియాతో బాధపడుతున్న వ్యక్తులు ఫోన్ ద్వారా తమ అభిప్రాయాలను ఎలా వ్యక్తపరచవచ్చో చెబుతున్నారు. కోచింగ్ తరగతుల్లో వారి అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తీకరించడం కూడా నేర్పుతున్నారు.

**యువత మాత్రమే ఈ వ్యాధికి ఎందుకు బలైపోతున్నారు? :** నేటి యువతలో ఎక్కువ మంది మెసేజ్ ల ద్వారానే సంభాషిస్తున్నారని ఒక నివేదిక పేర్కొంది. చాలా అరుదుగా ఒకరికొకరు ఫోన్ చేసుకుని మాట్లాడుకుంటారు. అందుకే వాళ్ళు కాల్స్ లో తడబడతారు. 18 నుండి 34 సంవత్సరాల మధ్య వయస్సు గల 70శాతం మంది మెసేజ్ ల ద్వారా మాట్లాడటానికి ఇష్టపడుతున్నారని ఒక సర్వేలో తేలింది. ఎందుకంటే ఇదే వారి కంఫర్ట్ జోన్. అందుకే వారు ఈ వ్యాధి బాధితులుగా మారుతున్నారు.

# ట్రంప్ బెదిరింపులపై ట్రూడో ఎదురుదాడి

**టారిఫ్లు విధిస్తానన్న అమెరికా కాబోయే అధ్యక్షుడు ట్రంప్**

**ప్రతీకార చర్యలకు ఏర్పాట్లు చేస్తున్న కెనడా ప్రధాని ట్రూడో**

కెనడా: భరించలేని స్థాయిలో టారిఫ్లు విధిస్తానని అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రధాని ట్రూడో మరోసారి స్పందించారు. తాము వాణిజ్య యుద్ధాన్ని కోరుకోవడంలేదని.. అవసరమైతే మాత్రం దానికి ప్రతిస్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దేశ రాజధానిలో ఆయన ప్రావిన్షియల్, టెరిటోరియల్ నాయకులతో సమావేశమై అమెరికా నుంచి పొంచి ఉన్న టారిఫ్ల ముప్పుపై చర్చించారు. ప్రతిస్పందన విషయంలో ఉన్న ప్రతి అవకాశాన్ని చర్చించినట్లు ట్రూడో పేర్కొన్నారు. దీని వల్ల వచ్చే భారాన్ని కెనడాలోని అన్ని ప్రాంతాలు సమానంగా పంచుకోవాలని.. ఏదో ఒక ప్రాంతంపై మాత్రమే మోపకూడదని నిర్ణయించుకొన్నట్లు చెప్పారు. అమెరికా నుంచి జరిగే దిగుమతి చేసుకొనే స్టీల్,గాజు ఉత్పత్తులపై, ఫ్లోరిడా ఆరెంజ్ జ్యూస్పైనా టారిఫ్లు విధించాలని నిర్ణయించారు.

మరోవైపు అల్బర్టా ప్రావిన్స్ ప్రీమియర్ డేనియల్ స్మిత్ స్పందిస్తూ.. అమెరికాకు చమురు, విద్యుత్తు ఉత్పత్తి తగ్గిపోతే ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కెనడాలోని ఆ ప్రావిన్స్ నుంచే అత్యధికంగా చమురు అమెరికాకు ఎగుమతి అవుతుంది. కానీ, ఒంటారియో ప్రీమియర్ మాత్రం దేశం మొత్తం ఒక్కటిగా ట్రంప్ను ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ఇక అమెరికా-కెనడాలు కీలక వ్యాపార భాగస్వాములు. అమెరికాలోని 36 రాష్ట్రాలకు అత్యధిక ఎగుమతుల కేంద్రంగా కెనడానే నిలిచింది.



నిత్యం 3.6 బిలియన్ డాలర్లు విలువైన వస్తుసేవలు సరిహద్దులు దాటి వెళుతుంటాయి. ఇప్పటికే కెనడా ప్రభుత్వం సరిహద్దు భద్రతకు బిలియన్ డాలర్లు వెచ్చించాలని నిర్ణయించింది. ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మానవ అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ఈ మొత్తం వినియోగించనుంది. ట్రంప్ సోమవారం అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# కాల్పుల ఒప్పందం ఘనత నాదంటే

### క్రెడిట్ కోసం బైడెన్-ట్రంప్ పోటీ

వాషింగ్టన్: గాజాలో శాంతి ఒప్పందం కుదరగా.. మరోచోట వివాదం మొదలైంది. ఆ ఒప్పందం కుదిర్చిన ఘనతను దక్కించుకోవడం కోసం ట్రంప్-బైడెన్ల మధ్య మాటల యుద్ధం మొదలైంది. దీనికి ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ కూడా తోడయ్యారు.

తన ప్రమాణస్వీకారం నాటికి బందీలను విడుదల చేయకపోతే హమాస్ తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొన్నాళ్ల క్రితం ప్రకటించారు. మరోవైపు నెతన్యాహును కూడా విమర్శించే ఓ వీడియోను ఆయన షేర్ చేశారు. దీంతో ఇరువర్గాలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఇక బైడెన్ కార్యవర్గంలోని ఆంటోనీ బ్లింకెన్ కూడా తరచూ ఇజ్రాయెల్ వెళ్లి చర్చలను ముందుకుతీసుకెళ్లారు.

ఇజ్రాయెల్-హమాస్ల మధ్య డీల్ కుదిరిన వార్తలు వచ్చిన వెంటనే ట్రంప్ సోషల్మీడియా ట్రూత్లో స్పందించారు. "ఇది చాలా గొప్ప కాల్పుల విరమణ ఒప్పందం. నవంబర్లో నా విజయం ఫలితంగా నా కార్యవర్గం శాంతిని కోరుకుంటుందనే విషయాన్ని ప్రపంచం మొత్తానికి చాటింది. మొత్తం అమెరికన్లు, మిత్రుల భద్రతను కాపాడేందుకు అవసరమైన ఒప్పందాలపై చర్చిస్తామనడానికి ఇది చిహ్నంగా నిలిచింది" అని పేర్కొన్నారు.



మరోవైపు బైడెన్ తన చివరి ప్రసంగం ప్రారంభంలో మాట్లాడుతూ "తాను గత మే నెలలో ప్రస్తావించిన అంశాలు ఈ డీల్లో ఉన్నాయి. వాటిని ఐరాసతో భద్రతామండలి సహా అన్ని దేశాలు అత్యధికంగా ఆమోదించాయి" అని పేర్కొన్నారు. తన కెరీర్లోనే చేసిన కఠినమైన డీల్ ఇదేనని చెప్పారు. కాబోయే అధ్యక్షుడి బృందంతో కూడా సమన్వయం చేసుకొని చర్చలు ముందుకుతీసుకెళ్లాలని తన బృందానికి సూచించినట్లు పేర్కొన్నారు. కానీ, ఈ శాంతిఒప్పందం కుదరడంలో ట్రంప్ పాత్ర లేదని బైడెన్ కొట్టి పారేశారు. ఈ అంశంపై ఓ విలేకరి ప్రశ్నించగా.. 'అది జోకా..?' అంటూ వెటకారంగా స్పందించారు.

మరోవైపు ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ కూడా స్పందిస్తూ.. ఈ డీల్ కుదిర్చినందుకు జోబైడెన్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికన్ల భద్రతకు అధ్యక్షుడు అధిక ప్రాధాన్యం ఇస్తారన్నారు. మరోవైపు ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు స్పందిస్తూ ట్రంప్, బైడెన్ ఇద్దరికీ ధన్యవాదాలు తెలిపారు. చాలామంది బందీలను విడిపించడంలో కీలకపాత్ర పోషించినందుకు ట్రంప్నకు ప్రత్యేకంగా థాంక్స్ చెప్పారు. అంతకుముందు తాను అధ్యక్షుడు జోబైడెన్తో కూడా మాట్లాడినట్లు వెల్లడించారు.

# సైఫ్ అలీఖాన్పై దాడి..

### ఆందోళన లో కరీనా కపూర్



ముంబై, జనవరి 16: బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీఖాన్పై దుండగుడు దాడి చేసిన ఘటనతో ఆయన భార్య కరీనా కపూర్ తీవ్ర ఆందోళన చెందారు. ఆ క్రమంలో ఈ ఘటన ఎలా చోటు చేసుకుందంటూ.. తన నివాసంలో పని చేసే సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సంఘటన జరిగిన తీరును కరీనా కపూర్కు ఈ సందర్భంగా వారు వివరించారు. కరీనా కపూర్.. తన నివాసంలోని పని వారుతో మాట్లాడుతోన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఈ దాడి జరిగిన సమయంలో కరీనా కపూర్ ఇంట్లో లేరు. ఈ దాడి ఘటనపై సమాచారం అందుకున్న ఆమె హుటాహుటిన తన ఇంటికి చేరుకున్నారు. ఈ ఘటనపై సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్ టీమ్లు స్పందించాయి. ఇది ఊహించని పరిణామమని స్పష్టం చేశాయి.

## నువ్వు మహా డ్రామా రావు అని ప్రజలకు తెలుసు : చామల కిరణ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి : తెలంగాణ ప్రజల డబ్బుతో నీ దోస్తులను కాపాడిన ఘనత నీది కేటీఆర్ అంటూ విమర్శలు గుప్పించారు ఎంపీ చామల కిరణ్ కమార్ రెడ్డి. గురువారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల చెవిలో వువ్వు పెట్టకు కేటీఆర్.. నువ్వు మహా డ్రామా రావు అని తెలుసు ప్రజలకు అని ఆయన మండిపడ్డారు. నీ నటనకు ఆస్కార్ అవార్డు వచ్చే అవకాశం ఉందని ఆయన సెటైర్లు వేశారు.

తెలంగాణలో మేమే ఎప్పుడు అధికారంలో ఉంటామని ఒక నియంత లాగా మీ నాయన నువ్వు వ్యవహారించారని, నీ బాగోతం.. నువ్వు, తెలంగాణ ప్రజలకు తెలుసు అని ఆయన వ్యాఖ్యానించారు. నువ్వు ఒక యువరాజువు అని నీ దోస్తులకు దోచిపెట్టడం కోసమే ఈ కార్ రేస్ చేశావని ప్రజలందరికీ తెలుసు అని ఆయన అన్నారు. ఎఫ్ఈవో ఫార్ములా ఈ ఆపరేషన్స్ అనేది హైదరాబాద్‌కి నేనే తీసుకొచ్చాను, దానిని కాపాడాలని ఇది హైదరాబాద్ కి తలమానికం అని, అందుకోసమే హెచ్ఎండిఏ నుంచి 55 కోట్ల రూపాయలు ఖర్చు చేశానని గొప్పలు, ప్రగల్బాలు పలుకుతున్నావు కేటీఆర్, నిజ నిజాలు వాస్తవాలు తెలంగాణ ప్రజలకు తెలుసు అని, ఏస్ నెక్స్ట్ జెనరేషన్స్ గ్రీన్కో సంస్థ యాజమాన్యం నీకు అత్యంత దగ్గర మిత్రులు అని ఆయన అన్నారు. వారిని కాపాడటానికి సీజన్ 1కి వాగ్దానం చేసిన 90 కోట్ల చెల్లించని కారణంగా.. 30 కోట్లు ఇచ్చి, 60 కోట్లు ఇవ్వకపోవడం వల్ల వాళ్లు నోటీసులు జారీ చేసి, కాంట్రాక్టు రద్దు చేస్తామని చెప్తే, నీ మిత్రులు గ్రీన్ కో ప్రమోటర్స్ ను నీ బాల్య మిత్రులను కాపాడడం కోసం అక్టోబర్ 2023లో హెచ్ఎండిఏ నిధుల నుండి నిధులు ట్రాన్స్ఫర్ చేసి వారిని కాపాడడం జరిగింది మీరు అని ఆయన వెల్లడించారు.

దానికి గ్లోబల్ హైదరాబాద్ను కాపాడడం కోసమే అని గొప్పలు అని, నీ మిత్రులకు తెలంగాణ సంపదను దోచిపెట్టినవ్ అని తెలంగాణ ప్రజలకు క్లియర్ గా తెలుసు అని ఆయన విమర్శించారు.

నువ్వు స్వాతంత్ర్య సమరయోధునిగా, ఏదో దేశానికి గొప్ప చేశాను అనే విధంగా గొప్పలు చెప్తున్నావ్ ఈ కార్ రేస్ విషయంలో.. నీ గురించి, నీ వ్యవహారం గురించి, ఈ కార్ రేస్ విషయంలో ఏం జరిగింది అనే విషయం గురించి ప్రజలు గమనిస్తున్నారని చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# భారీ పెట్టుబడులే లక్ష్యం

## నేటి నుంచి సీఎం రేవంత్ విదేశీ పర్యటన


- జనవరి 17 నుంచి 24 వరకు సీఎం పర్యటన
- పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గురువారం నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. జనవరి 17 నుంచి 24 వరకు సింగపూర్, స్విట్జర్లాండ్ దేశాల్లో సీఎం పర్యటించనున్నారు. సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ పర్యటనల్లో పాల్గొననున్నారు. గురువారం రాత్రి 10 గంటలకు ఢిల్లీ నుంచి రేవంత్ రెడ్డి బృందం సింగపూర్కు బయలుదేరుతుంది. 17, 18, 19 తేదీల్లో సింగపూర్లో మూడు రోజులు పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ను రేవంత్ రెడ్డి బృందం సందర్శిస్తుంది. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయనుంది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో సీఎం ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్లో రివర్ ఫ్రంట్ను సందర్శిస్తారు. ప్రపంచ స్థాయిలో మూసీ వునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు. సింగపూర్ పర్యటన అనంతరం సీఎం బృందం 20వ తేదీ ఉదయం దావోస్కు చేరుకుంటుంది. 20వ నుంచి 22 వరకు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకు మించిన పెట్టుబడుల లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులతో సమీక్షలో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన వునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ వునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి. గత ఏడాది దావోస్ పర్యటనతో పాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. దేశంలో అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తెలంగాణకు భారీగా పెట్టుబడులు సమీకరించే లక్ష్యంతో సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ విదేశీ పర్యటనకు బయల్దేరుతోంది. మూడు రోజుల దావోస్ పర్యటన అనంతరం 24న హైదరాబాద్కు సీఎం బృందం చేరుకుంటుంది

# భూమాత పేరుతో కబ్జాలు

- గత ప్రభుత్వ హయంలో టిఆర్ఎస్‌లో ఉన్న నేతలు కాంగ్రెస్ లో చేరారు
- గిరిజనుల భూములను చేరబట్టారు
- మూడు తరాలుగా అక్కడే ఉంటున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలన్న ఎంపీ
- భూమాత చట్టాన్ని తెచ్చామని చెప్పిన మంత్రే భూములు లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం
- కాంగ్రెస్ నేతలు హైదరాబాద్ రింగ్ రోడ్డు చుట్టూ పేదల భూములు లాక్కుంటున్నారని ఆరోపణ
- 12 నుండి 15 వేల కోట్ల భూ ఆక్రమణకు యత్నిస్తున్నారు
- సెలవు రోజుల్లో కోర్టు ఆర్డర్ తెచ్చుకుని గిరిజనులను బెదిరిస్తున్నారు
- పోలీసులను పెట్టి ఆక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు
- సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పందించాలి : ఎంపీ రఘునందన్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూమాత పేరుతో గత ప్రభుత్వంలో గుర్రైన భూములను కాపాడుతామని కాంగ్రెస్ నేతలే వేలకోట్ల భూకబ్జాకు పాల్పడుతున్నారని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆరోపించారు. గురువారం ఆయన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మారిందేమీ లేదని గులాబీ కండువా పోయి మూడు రంగుల కండువానే మారిందన్నారు. రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల మధ్యన ఉన్న దశాబ్దాల కాలంగా గిరిజనులు సాగు చేసుకుంటుండగా 85 ఎకరాల భూమి మీద కోర్టు కు వెళ్లి కోర్టులను తప్పుదోవ పట్టించి ఆర్డర్లు తెచ్చుకుని, పోలీసులతో బెదిరించి సెలవు రోజుల్లో భూమి ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. ఈరోజు ఆయన నాంపల్లి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేతనైతే మూడు తరాలుగా అక్కడే ఉంటున్న గిరిజన రైతులకు పట్టాలు ఇప్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లాలోని రామచంద్రపురం మండలం, శంకర్పల్లి మండలం మధ్య చాలాకాలంగా భూవివాదం నడుస్తోందని శంకర్పల్లిలోని కొండకల్, రామచంద్రపురంలోని వెలిమెల గ్రామాల మధ్య మిగిలిన దాదాపు రూ.1,500 కోట్ల విలువైన 85 ఎకరాలను కబ్జా చేసేందుకు ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల భూములను కాపాడేందుకే ధరణి స్థానంలో భూమాత చట్టాన్ని తెచ్చామని అసెంబ్లీలో ఉపన్యాసాలు ఇచ్చిన మంత్రి ఇప్పుడు పేద ప్రజల భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పేదలకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నిస్తే పోలీసులను అడ్డు పెట్టుకొని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఒక రంగు పోయి మూడు రంగుల జెండా వచ్చిందే తప్ప ప్రజల బతుకులు మారలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు కొంతమంది హైదరాబాద్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న పేదల ఖాళీ స్థలాలను, భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. ఈ విషయమై తాను పూర్తి వివరాలతో మాట్లాడుతున్నారని ఏ చాలెంజ్ కైనా సిద్ధమన్నారు. 1200 నుండి 1500 కోట్ల రూపాయల భూమి కబ్జా చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలోని పెద్దలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు తాను ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఉన్న వెలిమెల భూమి వద్దకు వెళ్తానని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో ఎంక్వయిరీ చేయించి భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఈడీ కార్యాలయం వద్ద రసాభస

- దూసుకొచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- పలువురు నేతల అరెస్ట్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ఫార్ములా ఈ కేసు రేసులో మాజీ మంత్రి కేటీఆర్ను ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. కేటీఆర్ ఈడీ విచారణ నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా ఈడీ కార్యాలయానికి తరలివచ్చారు. ఈ క్రమంలో ఈడీ ఆఫీసు వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గులాబీ శ్రేణులు నినాదాలు చేస్తున్నారు. కేటీఆర్ ఈడీ ఆఫీసుకు వస్తున్నారని తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు ముందుగానే పెద్దసంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. కేటీఆర్ వాహనం రాగానే ఒక్కసారిగా ఈడీ కార్యాలయం వైపుకు నేతలు, కార్యకర్తలు దూసుకొచ్చారు. ముందుగానే 200 మందితో భద్రతను ఏర్పాటు చేసినప్పటికీ బీఆర్ఎస్ శ్రేణులను ఈడీ కార్యాలయానికి వెళ్లనీయకుండా అడ్డుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని చెప్పుకోవచ్చు. కేటీఆర్ కారు వచ్చిన వెంటనే వందల మంది కార్యకర్తలు కారు చుట్టేశారు. కేటీఆర్కు మద్దతుగా నినాదాలు చేశారు. దీంతో వారందరినీ అతి కష్టమ్మీద అక్కడి నుంచి తరలించిన తర్వాతే కేటీఆర్ కారును లోపలికి తీసుకెళ్లారు పోలీసులు. ఆపై ఈడీ కార్యాలయం వద్ద స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. పోలీసులకు బీఆర్ఎస్ నేతలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసు జులుం నశించాలి అంటూ బీఆర్ఎస్ నేతల నినాదాలు చేశారు. అనుమతి లేకుండా లోపలికి వచ్చారంటూ పలువురు బీఆర్ఎస్ నేతలను అదువులోకి తీసుకున్న పోలీసులు వారిని పోలీస్ స్టేషన్కు తరలించారు. సుమారు వంద మంది కార్యకర్తలు ఈడీ కార్యాలయం నుంచి వివిధ పోలీస్టేషన్లకు తరలించారు. అయితే భారీగా కార్యకర్తలు ఈడీ కార్యాలయానికి తరలిరావడంతో వారిని అదువు చేయడంలో పోలీసులు విఫలమయ్యారు.

ఆంక్షలు...

మరోవైపు ఈడీ కార్యాలయం వద్ద ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఈడీ ఆఫీసు ముందు ఉన్న రోడ్డుపై వాహనాలను అనుమతించని పరిస్థితి. గన్పార్క్ వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను మరో మార్గంలోకి మళ్లిస్తున్నారు. కేవలం ఆయ్కార్ భవన్ మీదుగా వచ్చే వాహనాలను మాత్రమే పోలీసులు అనుమతి ఇస్తున్నారు. కాగా.. ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ను ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ప్రధానంగా నిధుల మళ్లింపుపైనే కేటీఆర్ను విచారిస్తున్నారు ఈడీ అధికారులు. ఈ కేసులో ఇప్పటికే అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. ఒక్కొక్కరిని తొమ్మిది గంటల పాటు విచారించిన ఈడీ.. ఫార్ములా ఈ రేసుకు సంబంధించి ఒప్పందాలు, లావాదేవీలు, ఆర్బీఐ అనుమతులు లేకుండా ఏవిధంగా లావాదేవీలు జరిపారు అనే అంశాలపై పూర్తి స్థాయి వివరాలను సేకరించడంతో పాటు స్టేట్మెంట్ను రికార్డు చేశారు. ఈ ఇద్దరి స్టేట్మెంట్స్ ఆధారంగా కేటీఆర్ను ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు.

# ఏపీలో మరో భారీ ప్రాజెక్టు..

- రూ.10 వేల కోట్లతో ఆసియాలోనే అతిపెద్ద సౌర విద్యుత్ ప్లాంటు
- కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు
- ఇప్పటికే భూములను పరిశీలించిన రిలయన్స్ ఎన్యూ సన్‌టెక్ సంస్థ ప్రతినిధులు



కర్నూలుః ఆంధ్రప్రదేశ్లో మరో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఏకంగా రూ.10 వేల కోట్లతో పెట్టుబడి పెట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ఆసియా ఖండంలోనే అతిపెద్దది కావడం గమనార్హం. ఆ జిల్లాలో ఏర్పాటు కానున్న ప్రాజెక్టుతో రూపురేఖలే మారిపోనున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద సౌర విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు సంబంధిత సంస్థ ప్రతినిధులు ఇప్పటికే భూములను కూడా పరిశీలించగా.. త్వరలోనే అధికారికంగా ప్రకటన వెలువడనుంది.

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కంపెనీలు, పెట్టుబడులు, కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టుల్లో వేగం వుంజుకుంది. దీంతో ఎప్పటికప్పుడు కొత్త ప్రాజెక్టులు, ఒప్పందాలు, శంకుస్థాపనలతో కొత్త ఉత్తేజం వచ్చింది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్కు మరో కీలక ప్రాజెక్టు రానుంది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద సౌర ప్రాజెక్టు.. ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయనున్నారు. రూ.10 వేల కోట్లతో సౌర విద్యుత్ ప్లాంట్ పెట్టడానికి రిలయన్స్ ఎన్యూ సన్టెక్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ భారీ ప్రాజెక్టును కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు.. రిలయన్స్ ఎన్యూ సన్టెక్ సంస్థ ప్రతినిధులు భూములను కూడా పరిశీలించడం గమనార్హం.

ఆసియాలోనే అతిపెద్ద సౌర ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు కానుండగా.. ఈ ప్రాజెక్టు కోసం రిలయన్స్ ఎన్యూ సన్టెక్ రూ.10 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 930 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్తో పాటు 465 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టును కూడా ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఎన్యూ సన్టెక్ సిద్ధం అయింది. ఇటీవల కర్నూలు జిల్లాలో రిలయన్స్ ఎన్యూ సన్టెక్ ప్రతినిధులు రెండు స్థలాలను పరిశీలించారు. దీనికి సంబంధించి త్వరలోనే నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.

అయితే ఈ అతిపెద్ద సౌర విద్యుత్ ప్రాజెక్టు ద్వారా నిర్మాణ దశలోనే వెయ్యి మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక పరోక్షంగా మరో 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపాయి. సెకితో కలిసి రిలయన్స్ ఎన్యూ సన్టెక్ చేపట్టే ఈ ప్రాజెక్టును 2 ఏళ్లలోనే ప్రారంభించాల్సి ఉంటుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 25 ఏళ్ల కాలానికి విద్యుత్ కొనుగోలు చేసేలా సెకి ఒప్పందం చేసుకోనుంది. ఈ రిలయన్స్ ఎన్యూ సన్టెక్ కర్నూలులో ఏర్పాటు చేసే ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి అయిన సోలార్ విద్యుత్ను దేశంలోని వివిధ విద్యుత్ పంపిణీ సంస్థలకు సరఫరా చేయనున్నారు. బిల్డ్ ఓన్ ఆపరేట్ –బీఓటీ విధానంలో ఈ సోలార్ విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నారు.

# ఏపీఎస్ఆర్టీసీకి భారీ లాభాలు

## సంక్రాంతికి కాసుల పంట..




అమరావతి : ఏపీఎస్ ఆర్టీసీకి సంక్రాంతి పండుగ బాగా కలిసొచ్చింది. భారీ లాభాలు తీసుకొచ్చిపెట్టింది. స్పెషల్ సర్వీసులు, రాయతీలు బాగానే వర్కవుటయ్యాయి. ఫలితంగా.. ఏపీఎస్ ఆర్టీసీకి కోట్లల్లో లాభాలు చేకూరాయి. సంక్రాంతి పండుగ అంటేనే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పెద్ద పండుగ. ఎవరు ఎక్కడ స్థిరపడినా.. పండుగ వేళ స్వగ్రామానికి చేరుకుని.. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతుంటారు. ఇందుకోసం నెలా, రెండు నెలల ముందు నుంచే ట్రైన్ టికెట్లు, బసు టికెట్లు బుక్ చేసుకుంటుంటారు. అయినా సరే చాలా మందికి టికెట్లు దొరకవంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అందుకే.. ప్రయాణికులు సౌకర్యార్థం ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడిపింది.

పండుగ సందర్భంగా.. జనవరి 8 నుంచి 13 వరకు 3400 సర్వీసులు నడిపించగా.. జనవరి 16 నుంచి 20వ తేదీ వరకు ఏకంగా 3800 సర్వీసులు నడిపించింది ఏపీఎస్ఆర్టీసీ. మరోవైపు.. పండుగ సెంటిమెంట్ను ప్రైవేట్ ట్రావెల్స్ క్యాష్ చేసుకుని.. ప్రయాణికులను నిలువు దోపిడీ చేశాయి. ఈ క్రమంలో.. సంక్రాంతి పండుగకు నడిపే బస్సుల్లో ప్రయాణికులపై ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయమని సంస్థ ఎండీ ప్రకటించారు. అలాగే.. రానూపోనూ టికెట్లు ఒకేసారి ఆన్లైన్లో బుకింగ్ చేసుకున్న వారికి 10 శాతం డిస్కౌంట్ కూడా కల్పించింది. దీంతో.. ప్రయాణికులు ప్రైవేటు ట్రావెల్స్ను నమ్ముకోకుండా.. ఏపీఎస్ ఆర్టీసీనే నమ్ముకున్నారు. ఫలితంగా.. ఈ సంక్రాంతికి అధిక సంఖ్యలో ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేసి ఏపీఎస్ఆర్టీసీ సరికొత్త రికార్డు సాధించింది. దీంతో సంస్థకు కాసుల పంట పండింది. సంక్రాంతి పండుగ కోసమని 7200 బస్సులు రాను పోను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కాగా.. ఇప్పటి వరకూ ఏపీఎస్ఆర్టీసీలో సంక్రాంతికి 4 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణాలు సాగించారు. దీంతో.. ఇప్పటి వరకూ సంస్థకు రూ.12 కోట్ల ఆదాయం సమకూరటం గమనార్హం. సుమారుగా రూ.12.5 కోట్ల ఆదాయాన్ని ఏపీఎస్ఆర్టీసీ సంస్థ ఆశిస్తోంది.

## నితీష్ కుమార్ రెడ్డికి

# త్వరలో ఇంటి స్థలం

- సీఎం చంద్రబాబును కలిసిన నితీష్ కుమార్ రెడ్డి
- రూ.25 లక్షల చెక్కును బహుకరించిన సీఎం చంద్రబాబు




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి కలిశారు. ఆయనతో పాటు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఏసీఏ కార్యదర్శి, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ కూడా ఉన్నారు. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ ప్రకటించిన రూ.25 లక్షల చెక్కును నితీష్ కుమార్ రెడ్డికి సీఎం చంద్రబాబు బహుకరించారు. నితీష్ కుమార్ రెడ్డికి అతి త్వరలో ఇంటి స్థలం కేటాయిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

రాష్ట్రంలోని అంతర్జాతీయ క్రీడాకారులకు అండగా ఉండి అన్ని విధాలుగా ప్రోత్సాహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నితీష్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు సీఎం చంద్రబాబు.. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్–గావస్కర్ సిరీస్లో తన బ్యాటింగ్తో నితీష్ కుమార్ రెడ్డి సత్తా చాటాడు. దీంతో.. నితీష్ కుమార్ రెడ్డిని సీఎం చంద్రబాబు అభినందించారు. అనంతరం.. నితీష్ కుమార్ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

నితీష్ కుమార్ రెడ్డి అతి తక్కువ సమయంలోనే క్రికెట్ ప్రపంచంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. తన అద్భుత ఆటతీరుతో టీమిండియాలో స్థానం సంపాదించుకున్నాడు. ఆస్ట్రేలియాలో జరిగిన బీజీటీ సిరీస్లో అద్భుత సెంచరీ సాధించి సత్తా చాటాడు. ఇదిలా ఉంటే.. తాజాగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాడు.. అనంతరం సంక్రాంతి వేడుకల్లో కూడా పాల్గొన్నాడు.



# ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 12 మంది నక్సల్స్ హతం
- నక్సలైట్లకు గట్టి ఎదురుదెబ్బ- దక్షిణ బస్తర్ ప్రాంతంలో ఘటన



రాయ్పూర్ : ఛత్తీస్గఢ్లోని బీజాపుర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఊసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నందున– మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం– గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో పూజారీ కాంకేర్, మారేడుబాక అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టాయి. దంతెవాడ, బీజాపుర్, సుక్మా జిల్లాల పరిధిలోని డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, కు చెందిన 1500 మంది జవాన్లు ఈ ఆపరేషన్లో పాల్గొన్నారు. వారంతా అడవిలో గాలింపు చర్యలు చేపడుతుండగా మావోయిస్టులు ఎదురుపడ్డారు. ఈ క్రమంలోనే పరస్పరం ఎదురుకాల్పులు జరిగాయి. మావోయిస్టులు అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు.

# ప్రయాగ్ రాజ్‌లో శ్రీవారి కల్యాణాలు

- వైభవంగా నిర్వహించాలన్న టిటిడి ఈవో జె. శ్యామలరావు
- ఏర్పాట్లపై ఈవో ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష



తిరుపతి .: ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళలో టిటిడి నిర్వహించనున్న శ్రీవారి కల్యాణోత్సవాలను వైభవంగా నిర్వహించాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. ప్రయాగ్ రాజ్ సెక్టార్ 6లో టిటిడి చేపడుతున్న రోజువారి కార్యక్రమాలపై టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12 తేదీలలో జరుగనున్న శ్రీవారి కల్యాణోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఉత్తరాది భక్తులు విరివిగా వచ్చే అవకాశం ఉంటుందని, భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా జనవరి 29న మౌని అమావాస్య, ఫిబ్రవరి 3న వసంత పంచమి, ఫిబ్రవరి 12న మాఘ పౌర్ణమి, ఫిబ్రవరి 26న శివరాత్రి లాంటి ప్రధాన రోజులలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, టిటిడి విజిలెన్స్ అధికారులు, ప్రయాగ్ రాజ్ పోలీసులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీవారి నమూనా ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు చేయాలని సూచించారు. శ్రీవారి భక్తులకు ఉచితంగా ఇచ్చే చిన్న లడ్డూలను సమకూర్చుకోవాలన్నారు. ప్రయాగ్ రాజ్ లో టిటిడి చేపడుతున్న రోజువారి శ్రీవారి కైంకర్యాలు, సౌకర్యాలను వర్చువల్ ద్వారా టిటిడి ఈవోకు టిటిడి అధికారులు నివేదించారు. శ్రీవారికి రోజువారి సుప్రభాత సేవ నుంచి ఏకాంత సేవ వరకు జరుగుతున్న సేవలను వివరించారు. శ్రీవారి నమూనా ఆలయానికి రోజువారి భక్తులు ఎంత మంది వస్తున్నారు, వారికి ఎలాంటి సౌకర్యాలు చేపడుతున్నారు, టిటిడి సిబ్బందికి ఏర్పాటు చేసిన సౌకర్యాలపై అధికారులను ఈవో అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, హెచ్ డి పిపి అడిషనల్ సెక్రటరీ పి.వి. రామ్ గోపాల్, ప్రోగ్రాం అధికారి రాజ గోపాల్, విజీవో శ్రీమతి సదాలక్ష్మి పాల్గొనగా, వర్చువల్ సమావేశం ద్వారా హెచ్ డి పిపి సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్, గుణభూషణ్ రెడ్డి, డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు ఇచ్చే వరకు ప్రశ్నిస్తాం

## హామీలని ప్రక్కదారి పట్టించడానికే అరెస్టులు : కౌశిక్ రెడ్డి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రక్కదారి పట్టించడానికే అరెస్టులని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గట్టిగా ఆరు గ్యారంటీలు అడిగుతే తమపై కేసులు పెడుతున్నారు.. కేటీఆర్ ఇచ్చిన పథకాలను అడిగితే తమపై కేసులు పెడుతున్నారని కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ– ఫార్ములా కేసు ఓ లొట్టపీసు కేసు అని ఆరోపించారు.. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన నడువుతున్నారు.. కేటీఆర్ టెస్లా కంపెనీని హైదరాబాద్ తీసుకురావడానికి ఇన్వెస్ట్ చేయడానికి ఫార్ములా– ఈ తీసుకువచ్చారని అన్నారు. కేటీఆర్ రూ.55 కోట్లు ఆఫిషియల్గా పంపామని చెప్పారు.. కరప్షనే లేనప్పుడు కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. ప్రోసీజర్ లాప్స్ లేదు.. ఒకవేళ ప్రోసిజర్ లాప్స్ ఉంటే చీఫ్ సెక్రటరీ బాధ్యత వహించాలని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తుంది.. ఆరు గ్యారంటీలు ఇచ్చేవరకు ప్రశ్నిస్తాం.. కడుగేస్తామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావులని అరెస్టు చేసి దోచుకోవాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోట్లాది రూపాయలకి అమ్ముడుపోయాడు.. కాబట్టి నీది ఏ పార్టీ అని అడిగాను.. మా బట్టలు ఇప్పుతానని అంటే ఊరుకోవాలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ లేకపోతే వార్డుమెంబర్ గా కూడ గెలవడని విమర్శించారు. కరీంనగర్ సమీక్ష సమావేశంలో మంత్రుల ఆదేశాల మేరకు అందరూ ఎమ్మెల్యేలు తనను బెదిరించారన్నారు. రేవంత్ రెడ్డి డీకే అరుణని గతంలో తిట్టలేదా..? జూపల్లి కృష్ణారావుని నాడు నోటికొచ్చినట్లు మాట్లాడితే నీ మీద కేసు పెట్టలేదా..? అని ప్రశ్నించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమారే తన మీద దాడి చేశాడని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తెలిపారు. హైడ్రా అనేది దందా కోసం పెట్టారు.. తన మీద 28 కేసులు పెట్టారు.. ఇవన్నీ ప్రజల కోసం ప్రశ్నిస్తే పెట్టినవేనని అన్నారు. పీడీ యాక్ట్ పెడతామని అంటున్నారు.. తన మీద పీడీ యాక్ట్ పెట్టే ముందు 89 కేసులున్న రేవంత్ మీద పెట్టాలని పేర్కొన్నారు. పండగ పూట తనను అరెస్ట్ చేయడం తమ నేతల్ని, కార్యకర్తల్ని హౌస్ అరెస్ట్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. తాను చేసిన క్రైమ్ ఏంటి.. తనను ఎందుకు అరెస్ట్ చేశారు.. ప్రజలు ఆలోచించాలన్నారు. కౌశిక్ రెడ్డి కేసులకు భయపడడు.. తాను సంజయ కుమార్ పై ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫిరాయింపులకు పాల్పడిన వారిని రేవంత్ రాళ్లతో కొట్టమన్నాడు.. తాను రాళ్లతో దాడి చేయలేదు.. ప్రశ్నించానని కౌశిక్ రెడ్డి తెలిపారు.



## ఫలించిన

# భారతావని కల

### సత్ఫలితాలు ఇస్తున్న ఇస్రో ప్రయోగాలు

### స్పేడెక్స్ డాకింగ్ సక్సెస్ తో నాలుగో దేశంగా భారత్

**స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో వర్గాలు వెల్లడించాయి. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. ఈమేరకు స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఇస్రో గురువారం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

గత డిసెంబరు 30న తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్సెంటర్ (షార్)లో నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 (పీఎస్ఎల్వీ)లో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్-1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్-1ఎ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తర్వాత వీటి డాకింగ్ కోసం మూడుసార్లు ప్రయత్నించగా.. పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది. చివరకు గురువారం వీటి అనుసంధాన ప్రక్రియను చేపట్టారు.

### ఉపగ్రహాలను అనుసంధానం చేసే వరుసలో భారత్

ఈ క్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకువచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్ను మొదలుపెట్టారు. ఇది విజయవంతం అయినట్లు ఇస్రో తమ పోస్టులో తెలియజేసింది. దీని కోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటి వరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉ పగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. ఈ ప్రయోగంతో ఈ తరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది. మొత్తానికి ఇస్రో మరో మైలురాయి చేరింది. రెండు ఉపగ్రహాలను సాంకేతికంగా అనుసంధానం చేసే వరుసలో భారత్ చేరింది.

### లశాస్త్ర, సాంకేతికపరంగా

అంతరిక్షంలో స్పీడెక్స్ డాకింగ్ అనేది శాస్త్ర, సాంకేతికపరంగా చాలా క్లిష్టమని చెప్పుకోవచ్చు. కానీ ఇస్రో మాత్రం స్పీడెక్స్ డాకింగ్ను విజయవంతంగా పూర్తి చేసి అంతరిక్షంలో రెండు శాటిలైట్లను దగ్గరకు చేర్చి మరోసారి ప్రపంచ దేశాలకు భారత్ సత్తా ఏంటో చూపించింది. చైనా, రష్యా, అమెరికా సరసన భారత్ను చేర్చి ప్రతీ భారతీయుడు గర్వించేలా చేసింది ఇస్రో. దాదాపు వందకిలోల మీటర్ల వేగాన్ని ఒక్కసారిగా 0.013 కిలోమీటర్ల వేగానికి తగ్గించి అనుసంధానం చేయాల్సి ఉంటుంది. 220 కేజీల బరువున్న ఒక్కో శాటిలైట్ను ఒక్కచోటకు చేర్చి కలిపారు. రెండు ఉపగ్రహాలను ఒకదగ్గరకు చేర్చడంలో ఇస్రో సక్సెస్ అవడంతో ఇస్రోలో సంబరాలు చేసుకుంటున్నారు.

### యావత్ భారతీయులకు అభినందనలు

శాటిలైట్లను ప్రయోగించిన పిక్సల్, చివరకు గురువారం వీటి అనుసంధాన ప్రక్రియను చేపట్టారు. ఈక్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకొచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్ ను మొదలుపెట్టారు.

ఇది విజయవంతమైనట్లు ఇస్రో తమ పోస్టో రాసుకొచ్చింది. దీనికోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. తాజా ప్రయోగంతో ఈతరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది.

### మోదీ హర్షం..

దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. "అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక బృందానికి అభినందనలు. రాబోయే సంవత్సరాల్లో మన దేశ ప్రతిష్మాత్మక అంతరిక్ష ప్రయోగాలను ఇది కీలక మెట్టుగా నిలిచింది" అని ప్రధాని

### అసలేంటీ స్పేడెక్స్ అన్డాకింగ్


స్పేడెక్స్ మిషన్లో రెండు చిన్నసైజు స్పేస్క్రాఫ్టు ఉంటాయి. ఒక్కోటి సుమారు 220 కిలోల బరువు ఉంటుంది. పీఎస్ఎల్వీ - సీ60 రాకెట్ ద్వారా వీటిని ప్రయోగించనున్నారు. ఇవి భూమి నుంచి 470 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తాయి. వీటిలో ఒకటి ఛేజర్ (SDX01) అనే శాటిలైట్(ఉపగ్రహం) కాగా, మరోటి టార్గెట్ విజయ వంతంగా డాక్ చేయడం, డాక్ అయిన స్పేస్క్రా ఫ్ట మధ్య ఎనర్జీ ట్రాన్స్ఫర్, అన్డాక్ అయిన తర్వాత పేలోడ్లను ఆపరేట్ చేయడం ఈ మిషన్ ముఖ్య లక్ష్యాలు. ఒక స్పేస్క్రాఫ్టును మరో స్పేస్క్రాఫ్ట్తో అనుసంధానం చేయడాన్ని డాకింగ్ అని, అనుసంధానమై ఉన్న రెండు స్పేస్క్రాఫ్ట్లను వేరుచేయడాన్ని అన్డాకింగ్ అని అంటారు.

### స్పేడెక్స్ మిషన్ ప్రత్యేకతలు

తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేసిన టెక్నాలజీని ఉపయో గించడమే ఈ మిషన్. భారత అంతరిక్ష పరిశోధనలకు ఈ టెక్నాలజీ చాలా కీలకం. భారత అంతరిక్ష కేంద్ర నిర్మాణం - నిర్వహణ, భారత వ్యోమగా ములను చంద్రుడిపైకి పంపే ప్రణాళికలు కూడా ఈ భవిష్యత్ ప్లాన్లలో భాగమే. ఒక సాధారణ మిషన్ను పూర్తి చేయడం కోసం ఎక్కువ రాకెట్లను ప్రయోగించాల్సి వచ్చినప్పుడు 'ఇన్ - స్పేస్ డాకింగ్' టెక్నాలజీ అవసరం అవుతుంది. ఉదాహరణకు, స్పేడెక్స్ మిషన్లో భాగంగా రెండు శాటిలైట్లు ఛేజర్ (SDX01), టార్గెట్ ( SDX 02)ను అంతరిక్షంలోకి ప్రయోగించనున్నారు. ఈ రెండు శాటిలైట్లు అత్యంత వేగంగా భూమి చుట్టూ పరిభ్రమిస్తాయి. రెండింటినీ ఒకే కక్ష్యలో, ఒకే వేగంతో తిరిగేలా ప్రయోగిస్తారు, కానీ ఈ రెండింటి మధ్య దాదాపు 20 కిలోమీటర్ల దూరం ఉండేలా వేరు చేస్తారు. దీనినే 'ఫార్ రెండెవూ' అని కూడా పిలుస్తారు.

### ఈ ప్రయోగం ఎందుకు కీలకం?


స్పేడెక్స్ మిషన్ విజయవంతమైతే, ప్రపంచంలో స్పేస్ డాకింగ్ టెక్నాలజీ ఉన్న నాలుగో దేశంగా భారత్ అవతరించనుంది. అంతరిక్షంలో డాకింగ్ చేయడం చాలా క్లిష్టమైన పని. స్పేస్ డాకింగ్ టెక్నాలజీ విషయంలో ఇప్పటి వరకు అమెరికా, రష్యా, చైనా మాత్రమే ముందంజలో ఉన్నాయి. స్పేడెక్స్ మిషన్ ద్వారా స్పేస్ డాకింగ్ టెక్నాలజీలో భారత్ నైపుణ్యం సాధించే అవకాశం ఉంది. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఈ మిషన్తో స్పేస్ డాకింగ్లో నైపుణ్యం సాధించడం ద్వారా భారత్ను ప్రత్యేక దేశాల జాబితాలో నిలబెడుతుందని అన్నారు. చంద్రయాన్ -4, భారత అంతరిక్ష కేంద్రం వంటి దీర్ఘకాలిక లక్ష్యాల సాధనలో ఈ డాకింగ్ టెక్నాలజీ కీలకమని ఆయన అన్నారు. గగన్యాన్ మిషన్కు కూడా ఇది ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు.



### ప్రయోజనాలు ..

ఈ మిషన్ లక్ష్యాలలో ఒకటైన డాక్ చేసిన స్పేస్క్రాఫ్ట్ల మధ్య ఎనర్జీ ట్రాన్స్ఫర్ 'స్పేస్ రోబోటిక్స్' వంటి భవిష్యత్ ప్రయోగాల్లో కీలకం కానుందని నిరూపించవచ్చు. అంతేకాకుండా, స్పేస్క్రాఫ్ట్ పూర్తి నియంత్రణ, అన్డాకింగ్ తర్వాత పేలోడ్ నిర్వహణ వంటి అంశాలు కూడా ఈ మిషన్ లక్ష్యాల్లో భాగంగా ఉన్నాయి. ఈ స్పేడెక్స్ మిషన్ పీఎస్ఎల్వీ 4వ స్టేజ్.. అంటే %ూూజువీ% - 4 (పీఎస్ఎల్వీ ఆర్బిటల్ ఎక్స్పెరిమెంటల్ మాడ్యూల్ - 4)ని కూడా ఉపయోగించనుంది. ఇది అకడమిక్ సంస్థలు, స్టార్టప్లకు సంబంధించిన 24 పేలోడ్లను కూడా తీసుకెళ్లనుంది. ఈ మిషన్లో భాగంగా డాక్ చేస్తున్న రెండు శాటిలైట్లు గంటకు 28,800 కిలోమీటర్ల వేగంతో తిరుగుతాయి. అంత వేగంతో కదులుతున్న వాటి వేగం తగ్గిస్తూ డాక్ చేయనుంది ఇస్రో. ఇది సవాల్తో కూడుకున్న పని.

### స్పేడెక్స్ అంటే..




స్పేడెక్స్ అంటే స్పేస్ డాకింగ్ ఎక్స్పెరిమెంట్. స్పేస్క్రాఫ్టును డాకింగ్, అన్డాకింగ్ చేసేందుకు అవసరమైన టెక్నాలజీ అభివృద్ధి, ప్రదర్శన స్పేడెక్స్ మిషన్ ప్రధాన లక్ష్యం. స్పేస్ డాకింగ్ అంటే అంతరిక్షంలో రెండు వ్యోమ నౌకలను ఒకదాని పక్కన మరొకటి చేర్చి అనుసంధానించడం. ఇండియన్ స్పేస్ రీసర్చ్ ఆర్గనైజేషన్(ఇస్రో) ప్రకారం, పీఎస్ఎల్వీ -సీ60 రాకెట్ సహాయంతో దీనిని అంతరిక్షంలోకి ప్రయోగించనున్నారు. డిసెంబర్ 21న లాంచ్ వెహికల్ను లాంచ్ ప్యాడ్ వద్దకు తరలించారు. దీనికి సంబంధించిన వీడియోను ఇస్రో ఎక్స్లో షేర్ చేసింది.

# టీమిండియా నయా కోచ్‌గా ఇంగ్లండ్ లెజెండ్..

వరుస వైఫల్యాలతో సతమతం అవుతోంది టీమిండియా. న్యూజిలాండ్ చేతుల్లో వైట్‌వాష్ అవడం, ఆస్ట్రేలియా టూర్‌లోనూ చిత్తవడంతో ఇంటా బయట భారత్‌పై విమర్శల జడివాన కురుస్తోంది. దీంతో కోచింగ్ స్టాఫ్‌ను మార్చాలని చూస్తోంది బీసీసీఐ. ముఖ్యంగా బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్ పనితీరుపై బోర్డు పెద్దలు అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. జనవరి 11న జరిగిన ఏజీఎం మీటింగ్‌లో ఈ విషయంపై చర్చించారని.. కోచింగ్ స్టాఫ్‌లో మార్పులు కంపల్సరీ అని సమాచారం. కొత్త బ్యాటింగ్ కోచ్‌గా ఓ ఇంగ్లండ్ లెజెండ్‌ను తీసుకోవాలని భావిస్తున్నారట.కివీస్, ఆసీస్ సిరీస్‌ల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుబ్‌మన్ గిల్ దారుణంగా విఫలమయ్యారు. కోహ్లీ అయితే ఒకే మాదిరిగా వరుసగా 8 ఇన్నింగ్స్‌లో ఔట్ అయ్యాడు. ఆఫ్ స్టంప్ ఆవలి బంతుల్ని గెలికి వికెట్ పారేసుకున్నాడు. ఈ నేపథ్యంలో అతడితో పాటు ఇతర బ్యాటర్ల టెక్నిక్‌ను సరిజేయ డంలో కోచింగ్ స్టాఫ్ నిర్లక్ష్యంపై బోర్డు పెద్దలు గుస్సా అయ్యారట. బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్‌ను తీసేయాలనే ఆలోచనలు కూడా చేశారట. అయితే నెగెటివిటీ పెరుగుతుందనే ఉద్దేశంతో అతడ్ని కొనసాగిస్తూనే.. అదనంగా ఇంకో బ్యాటింగ్ కోచ్‌ను ఎంపిక చేయాలని భావిస్తున్నారట. ఆ స్థానం కోసం ఇంగ్లండ్ దిగ్గజం కెవిన్ పీటర్సన్ సరైనోడని అనుకుంటున్నారని సమాచారం.





సూర్య
విజయవాడ
శుక్రవారం
17 జనవరి 2025



## జట్టులో నుంచి తీసేశారు.. నాన్నకు గుండెపోటు వచ్చింది..

### వారం పాటు నరకయాతన అనుభవించా.. భారత మహిళా స్టార్ షెఫాలీ ఆవేదన

### ఇటీవల తరచూ వికెట్ పారేసుకుంటుండటమే కారణం



భారత మహిళా బ్యాటర్ షెఫాలీ వర్మ కొన్ని ఆసక్తికర సంఘటనలు పంచుకున్నారు. గతేడాది న్యూజిలాండ్ తో సిరీస్ అయిన తర్వాత ఆమెను జట్టు నుంచి తొలగించారు. అయితే అంతకు రెండ్రోజుల ముందే తన తండ్రికి హార్ట్ ఎటాక్ రావడంతో ఈ విషయం చెప్పలేక పోయినట్లు పేర్కొంది. దాదాపు వారం రోజులపాటు హస్పిటల్లో ఉండి నరక యాతన అనుభవించినట్లు తెలిపింది. ఆ తర్వాత, తండ్రి పరిస్థితి మెరుగయ్యాక ఈ విషయం తెలిపినట్లు వెల్లడించింది. తన తండ్రి కోలుకున్న తర్వాత జాతీయ జట్టులో చోటు సంపాదించడం కోసం ఆయన తనకెంతో హెల్ప్ చేశారని, తన బలాలు బలహీనతలపై నజర్ పెట్టి, ఆటను ఎంతో మెరుగు చేశారని చెప్పుకొచ్చింది. ఇక షెఫాలీ ప్లేస్ లో జట్టులోకి వచ్చిన ప్రతీకా రావాల్ అదరగొడుతుంది. ఇప్పటివరకు 6 మ్యాచ్ లు ఆడిన ప్రతికా.. ఒక సెంచరీ, మూడు ఫిఫ్టీలతో అదరగొట్టింది. ఇటీవల ముగిసిన ఇర్లాండ్ వన్డే సిరీస్ లో భారీ సెంచరీ చేసి, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు కొల్లగొట్టింది.

**దేశవాళీల్లో సత్తా చాటుతున్న షెఫాలీ..** జట్టు నుంచి ఉద్వాసనకు గురయ్యాక తన శక్తి సామర్థ్యాలకు పెంచుకోవడంపై షఫాలీ నజర్ పెట్టింది. ముఖ్యంగా తన తండ్రి తనకెంతో సహకరించాడని పేర్కొంది. చిన్నప్పటి నుంచి తన ఆటను గమనిస్తున్న తండ్రికి అన్ని విషయాలను తెలుసని, కొన్నిసార్లు మన బలాలు మనం మరిచిపోయినా, వాళ్లు గుర్తు పెట్టుకుంటారని వెల్లడించింది. ఆయన శిక్షణలో మరింతగా రాటు దేలినట్లు తెలిపింది. తన జోన్లోలోని బంతులను ఎదుర్కోవడంతోపాటు స్ట్రైక్ రొటేట్ చేయడంపై మరింతగా ఫోకస్ పెట్టినట్లు వెల్లడించింది. ఈ క్రమంలో తన ఆట మరింతగా మెరుగైనట్లు తెలిపింది. టీమిండియాలో చోటు కోల్పోయాక దేశవాళీల్లో 12 మ్యాచ్ లాడిన షెఫాలీ.. నాలుగు వందలకుపైగా పరుగులు చేసింది. అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శిస్తూ, త్వరలోనే జాతీయ జట్టులోకి ఎంపిక కావాలని చూస్తోంది.

**దూకుడైన ఆటతీరకు కేరాఫ్ అడ్రస్..**న్యూజిలాండ్ సిరీస్ వరకు ఓపెనర్ గా షెఫాలీ ఆడింది. ఆ సిరీస్ లో వరుసగా 33, 12, 11 పరుగులతో విఫలమైన షెఫాలీని పక్కన పెట్టి, ప్రయోగాత్మకంగా ప్రతీకాను ఆడించారు. అయితే ఈ ప్రయోగం సూపర్ హిట్టయ్యింది. ఐర్లాండ్ తో వన్డే సిరీస్ లో తను అదరగొట్టి, జట్టులో చోటు సుస్థిరం చేసుకుంది. ముఖ్యంగా ఈ సిరీస్ లో మరో ఓపెనర్ స్మృతి మంధానతో కలిసి చక్కని శుభారంభాలను అందించింది. ముఖ్యంగా ఐర్లాండ్ తో చివరి వన్డేలో 233 పరుగుల భారీ పార్ట్నర్షిప్ ను మంధానతో కలిసి నెలకొల్పింది. ఇక ఇప్పటివరకు ఆరు వన్డేలు ఆడిన ప్రతీకా 444 పరుగులతో సత్తా చాటింది. ఇక స్పిన్నర్ గాను రెండు వికెట్లు తీసింది. ప్రతీకా రాణించడంతో ఇప్పట్లో షెఫాలీకి జట్టులో చోటు దక్కడంపై అనుమానాలు నెలకొన్నాయి. ఇక 2019లో అరంగేట్రం చేసిన ఫెఫాలీ.. 5 టెస్టులు, 29 వన్డేలు, 85 టీ20లు ఆడింది. అంతర్జాతీయంగా ఒక సెంచరీ, 17 ఫిఫ్టీలు సాధించింది. అయితే గత పది ఇన్నింగ్స్ లలో ఒక ఫిఫ్టీ కూడా సాధించలేక పోయింది. దీంతో టీమ్ మేనేజ్మెంట్ ఆమెపై వేటు వేసింది.

## రూల్ కఠినంగా అమలు చేయండి

### బీసీసీఐకి దిగ్గజ కామెంటేటర్ హర్షా బోగ్లే సూచన



గతేడాది నుంచి భారత్ టెస్టుల్లో అధ్వానమైన ప్రదర్శన చేస్తుండటంతో బీసీసీఐ ఇప్పటికే నష్ట నివారణ చర్యలకు దిగింది. ఆటగాళ్లకు కల్పిస్తున్న సౌకర్యాలకు కత్తెర వేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విదేశీ టూర్ 45 రోజులు ఉన్నప్పుడు కేవలం రెండు వారాల వరకు మాత్రమే క్రికెటర్ల భార్యలను వాళ్లతోపాటు అలో చేయాలని నిర్ణయించింది. అలాగే అంతకంటే తక్కువైతే ఆ వ్యవధిని వారానికి కుదించింది. ఇక ఒంటరి ప్రయాణాలకు, లగేజీకి సంబంధించి వివిధ మార్పులను తీసుకొచ్చింది. అలాగే ఆటగాళ్ల వేతనాలపై కోత కూడా విధించాలని నిర్ణయించినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా దీనిపై దిగ్గజ కామెంటేటర్ హర్షా బోగ్లే స్పందించాడు. బీసీసీఐ పలు మార్పులు చేస్తున్నట్లు ప్రచారమైతే జరుగుతోందని, అది ఎంతవరకు నిజమో తనకు తెలియదని పేర్కొన్నాడు. అయితే తాను మాత్రం ఒక రూల్ను కచ్చితంగా పొందుపరచాలని చూస్తానని, దీని ద్వారా కచ్చితంగా మేలు జరుగుతందనే అర్థంలో సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. దీంతో ఈ పోస్టు వైరలైంది. ఇండియన్ ఫ్యాన్స్ ఈ పోస్టుకు మద్దతుగా లైకులు, కామెంట్లు చేస్తూ షేర్ చేస్తున్నారు.

**ఆ వెసులుబాటు తీసెయ్యాలి..** ఇంతకీ హర్ష ఏం సూచించాడంటే.. ఆటగాళ్లకు వ్యక్తిగత పర్సనల్ రిలేషన్ పేజీలను తీసేయ్యాలని సూచించాడు. దీని ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అతని అభిప్రాయంగా కనిపిస్తోంది. మరి బీసీసీఐ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి. 2019 వరకు విదేశీ టూర్లకు వెళ్లినప్పుడు ప్లేయర్లు, తమ భార్యలను వెంట తీసుకెళ్లేందుకు కొన్ని ఆంక్షలు ఉండేవి. కొన్ని రోజుల పాటే ప్లేయర్లతో వాళ్లు గడిపేందుకు అవకాశముండేది. కోహ్లీ కెప్టెన్సీలో బీసీసీఐ ఈ నియంత్రణను ఎత్తి వేసింది. ఇక ఇటీవల సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో క్లీన్ స్వీప్తో టెస్టు సిరీస్ కోల్పోవడం, అలాగే ఆసీస్ టూర్లో 1-3తో టెస్టు సిరీస్ ఓడిపోయి, పదేళ్ల తర్వాత బోర్డర్-గావస్కర్ ట్రోఫీని కోల్పోవడం, దీని కారణంగా ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్ రేసు నుంచి టీమిండియా నిష్క్రమించడంపై బోర్డు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆటగాళ్లకు అందించే అదనపు సౌకర్యాలు, మినహాయింపులపై కోత విధించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఇకపై విదేశీ టూర్లకు వెళ్తే, తమ భార్యలను రెండు వారాల కంటే ఎక్కువగా తమతో పాటు గడపడానికి వీల్లేని నిబంధనతో ఆటగాళ్ల ఏకాగ్రత పెరుగుతుందని బోర్డు భావిస్తోంది. అలాగే విమానాల్లో వెళ్లేటప్పుడు 150 కేజీల కంటే అదనంగా ఉండే సరుకుకు ఆటగాళ్లే పే చేసేలా నిబంధనను పునరుద్ధరించింది.

**గంభీర్ మేనేజర్పైనా ఆంక్షలు..** గంభీర్ మేనేజర్.. గౌరవ్ ఆరోరాపై ఆంక్షలు విధించింది. ఆటగాళ్లతోపాటు అదే హెూటల్లో ఉండేందుకు వీల్లేదని తెలిపింది. స్టేడియంలో వీఐపీ బాక్సులో కూర్చునేందుకు అనుమతిని నిరాకరించింది. అలాగే టీమ్ బస్సులో ప్రయాణించేటప్పుడు అతనికి అనుమతిని రద్దు చేయడంతో పాటు టీమ్ బస్సు వెనకాల వచ్చే సదుపాయాన్ని కూడా రద్దు చేసింది. అలాగే ఆటగాళ్లు కూడా అందరూ విధిగా టీమ్ బస్సులోనే ప్రయాణించాలని, ఒంటరి ప్రయాణాలకు మంగళం పాడిందని తెలుస్తోంది.

అలాగే జట్టులో సహాయక సిబ్బందిని కూడా మూడేళ్ల కాలపరిమితికే పరిమితం చేయాలని నిర్ణయించింది. ఇప్పటివరకు జట్టులో సహాయక సిబ్బంది చాలా ఏళ్ల పాటు జట్టుతో ప్రయాణం చేస్తున్నారు. దీని వల్ల ఒకరకమైన అలసత్వం టీమ్లో చేరిందని, దీనికి పరిష్కారంగా మూడేళ్ల నిబంధన రూపొందించినట్లు తెలుస్తోంది. ఇక టెస్టు జట్టు కెప్టెన్ ఎంపికను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సమాచారం. వచ్చే జూన్లో ఇంగ్లాండ్తో ఐదు టెస్టుల సిరీస్ జరుగుతుండటంతో అప్పటిలోగా టెస్టు కెప్టెన్ను నియమించాలని బోర్డు ఆలోచనగా తెలుస్తోంది. ఇక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ వరకు సీనియర్లు కోహ్లీ, రోహిత్ల ప్రదర్శనను చూసి, ఆ తర్వాత వాళ్ల మనుగడపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. మరోవైపు పదర్శనను బట్టి ఆటగాళ్ల వేరియబుల్ పే చెల్లించాలని తెలుస్తోంది. ఏదేమైనా ముమ్మందు ఆటగాళ్లకు కాస్త కష్టంగా గడవనుందని తెలుస్తోంది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ తర్వాత గంభీర్ పదవీకాలంపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# కెప్టెన్‌గా రిషబ్ పంత్



### నేడు ప్రకటన విడుదలయ్యే అవకాశం

### విష్యత్తు లో టెస్ట్ కెప్టెన్ గా చేయడానికి సానుకూలం

### టీం నుంచి విరాట్ కోహ్లీ మిస్సింగ్?

భారత క్రికెట్లో కెప్టెన్సీ అంశం గత కొద్ది రోజులు గా వార్తల్లో నిలుస్తోంది. రోహిత్ శర్మ తర్వాత టెస్టు జట్టుకు కెప్టెన్గా ఎవరు వ్యవహరిస్తారనే దానిపై చర్చ సాగుతోంది. చాలా మంది నిపుణులు ఈ బాధ్యత కోసం స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్మెన్ రిషబ్ పంత్ పేరును కూడా సూచిస్తున్నారు. ఇది జరుగుతుందా లేదా అనేది రాబోయే నెలల్లో మాత్రమే తెలుస్తుంది. కానీ, అంతకుముందే పంత్ ఇప్పటికే జట్టు కమాండ్ను పొందాడు. ఇది టీమ్ ఇండియా కాదు. ఢిల్లీ క్రికెట్ జట్టు కమాండ్. అవును, స్టార్ వికెట్ కీపర్ రంజీ ట్రోఫీ తదుపరి మ్యాచ్కి ఢిల్లీ క్రికెట్ జట్టు కెప్టెన్సీని పొందాడు. ఈ మ్యాచ్కు ఢిల్లీ జట్టును జనవరి 17 శుక్రవారం ప్రకటించనున్నారు. రంజీ ట్రోఫీ గ్రూప్ దశ జనవరి 23 నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో టీమ్ ఇండియాలోని కొంతమంది ఆటగాళ్లు కూడా ఆడబోతున్నారు. ఢిల్లీ వైపు నుంచి పంత్ ఇప్పటికే తన లభ్యత గురించి అసోసియేషన్ అధ్యక్షుడికి తెలియజేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు జట్టుకు సారథి కూడా చేస్తాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఢిల్లీ తన తదుపరి మ్యాచ్ని సౌరాష్ట్రతో ఆడాల్సి ఉంది.టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, జనవరి 17, శుక్రవారం, ఢిల్లీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (%ఱఱజూ%) సెలక్షన్ కమిటీ ఈ మ్యాచ్ కోసం జట్టును ప్రకటిస్తుంది. నివేదికలో, %ఱఱజూ% అధికారిని ఉటంకిస్తూ, ఈ సమావేశంలోనే పంత్ పేరు ఆమోదించబడుతుందని చెబుతున్నారు. ఈ సమయంలో, 38 మంది ఆటగాళ్లతో కూడిన జట్టులో ఈ మ్యాచ్ కోసం జట్టును ఎంపిక చేస్తారు. ప్రస్తుతం ఈ జట్టును తదుపరి మ్యాచ్కు మాత్రమే ఎంపిక చేస్తున్నారు. ఆ తర్వాత కూడా ఢిల్లీ గ్రూప్ దశలో చివరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. కానీ, అందులో పంత్ ఆడే అవకాశం లేదు. విరాట్ కోహ్లీ విషయానికి వస్తే, ఇప్పటి వరకు స్టార్ బ్యాట్స్మెన్ నుంచి డీడీసీఏ ఎలాంటి అప్డేట్ను అందుకోలేదు. పంత్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి కోహ్లీ ఈ మ్యాచ్కు అందుబాటులోకి వస్తాడా లేదా అన్నది అందరి దృష్టి కోహ్లిపైనే ఉంది. అలాగే, ఇటీవల రోహిత్ శర్మ ముంబై రంజీ జట్టుతో ప్రాక్టీస్ చేశాడు. అతను కూడా తదుపరి మ్యాచ్లో పాల్గొనవచ్చని సూచించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జట్టులో భాగమైన కోహ్లీలాగే యశస్వి జైస్వాల్ (ముంబై), శుభ్మన్ గిల్ (పంజాబ్) తమ తమ జట్లతో ఆడేందుకు అంగీకరించారు.

# వాంఖడే స్టేడియానికి 50 ఏళ్లు..

### : గ్రౌండ్ స్టాఫ్ కి ఎంసిఏ అదిరిపోయే గిఫ్ట్

క్రికెట్ మ్యాచ్ అంటే ఎవరికైనా సాధారణంగా గుర్తొచ్చేది ప్లేయర్స్, కోచ్ లు, అంపైర్లు మాత్రమే. కానీ ఏ మ్యాచ్ జరగాలన్నా ముందు స్టేడియం ఉండాలి. ఆ స్టేడియాన్ని మెయింటెన్ చేసేది గ్రౌండ్ స్టాఫ్. వీరి గురించి చాలామందికి తెలియదు. తెలిసినా ఎవరూ పట్టించుకోరు. ఒక మ్యాచ్ జరగడానికి వీరు పడే కష్టం అంతా ఇంతా కాదు. పిచ్ ని సిద్ధం చేయడం, ఔట్ ఫీల్డ్స్ మెయింటెన్, ఒకవేళ వర్షం పడితే గ్రౌండ్ లోని నీరు బయటికి వెళ్లి పోయేటట్లు సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం, బౌండరీ రోప్ లను ఎప్పటికప్పుడు సరి చేయడం గ్రౌండ్ స్టాఫ్ వర్క్.

అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్ స్టాఫ్ కి నెలకు రూ. 30 వేల వరకు శాలరీ ఉంటుంది. అయితే వీరి శాలరీ దేశాలను బట్టి మారే అవకాశం కూడా ఉంది. స్టేడియం ఉన్న ప్రదేశం, అనుభవాల ఆధారంగా గ్రౌండ్ స్టాఫ్ జీతాలు మారుతుంటాయి. అయితే భారత్ సహా మరి కొన్ని దేశాలలో గ్రౌండ్ స్టాఫ్ శాలరీ కి సంబంధించిన ఓ సాంప్రదాయం ఉంది. వీరు పిచ్ ని బాగా మెయింటెనెన్స్ చేస్తే జట్లు లేదా క్రికెట్ బోర్డులు మ్యాచ్ ల తర్వాత వీరికి నగదును బహుమతిగా అందిస్తారు.ఇదిలా ఉంటే.. ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే స్టేడియం 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. జనవరి 19 తో వాంఖడే కి 50 సంవత్సరాలు నిండుతాయి. ఈ నేపథ్యంలో ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుండగా.. జనవరి 12వ తేదీన ముంబై రంజీ కెప్టెన్లను ముంబై క్రికెట్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది.



వినోద్ కాంబ్లీ, వసీం జాఫర్, సునీల్ గవాస్కర్, పృధ్వి షా వంటి పలువురు ఈ వేడుకకి హాజరయ్యారు. వీరికి ఎంసీఏ అధ్యక్షుడు అజింక్య నాయక్ జ్ఞాపికలు అందజేశారు. వాంఖడే స్టేడియంలో క్రికెట్ ఓనమాలు నేర్చుకున్న ఆటగాళ్లంతా ఈ కార్యక్రమానికి హాజరు కావడం విశేషం. అయితే తాజాగా మరో కార్యక్రమాన్ని నిర్వహించింది ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ). 178 మంది గ్రౌండ్ స్టాఫ్ కి జంబో గిఫ్ట్ హంపర్స్ ని అందజేసింది. ఇందులో ఐదు కేజీల చొప్పున గోధుమపిండి, బియ్యం, పప్పు, ఒక మిక్సర్ గ్రైండర్, హైడ్రేషన్ కిట్స్, కిట్ బ్యాగ్, బ్యాక్ ప్యాక్స్, టవల్స్, నోట్ ప్యాడ్స్, పెన్స్, బెడ్ షీట్స్, ట్రాక్ ప్యాంట్స్, జాకెట్స్, సన్ గ్లాసెస్, రెయిన్ కోట్, హాట్స్, గొడుగు, సన్ స్క్రీన్ వంటి వస్తువులతో కూడిన గిఫ్ట్ హంపర్స్ ని అందజేసింది.

# పాక్‌లో జరిగే మ్యాచ్ టిక్కెట్లు విడుదల..



2024 డిసెంబర్ 24వ తేదీన మినీ వరల్డ్ కప్ గా భావించే ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రకటించిన విషయం తెలిసిందే. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నీలో ఫైనల్ మ్యాచ్ తో కలిపి మొత్తం 15 మ్యాచ్ లు జరగబోతున్నాయి. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. ఈ 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. అంటే ఒక్కో గ్రూపులో నాలుగు టీమ్ లు ఉంటాయి.

గ్రూప్ - ఏ లో భారత్, పాకిస్తాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్. గ్రూప్ %-% బి లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం కానున్న ఈ ఛాంపియన్స్ ట్రోఫీ.. మార్చ్ 9 న ఫైనల్ మ్యాచ్ తో ముగుస్తుంది. ఒక్క టీమిండి యా మాత్రమే తన అన్ని మ్యాచ్ లను దుబాయ్ లో ఆడబోతోంది. అయితే పాకిస్తాన్ లో జరగబోయే ఈ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్లకు సంబంధించిన టికెట్ రేట్ ల గురించి ఇప్పుడు ఆసక్తికరమైన చర్చ మొదలైంది.


పాకిస్తాన్ క్రికెట్ బోర్డు స్వదేశంలో జరిగే మ్యాచ్ ల టికెట్ల ధరలను విడుదల చేసింది. అంటే లాహెూర్, కరాచీ, రావల్పిండిలో జరగబోతున్న మ్యాచ్ ల టికెట్ల ధరలను విడుదల చేసింది. ఇందులో ఒక్కో టికెట్ ధరని రూ. 1000 రూపాయలుగా ఫిక్స్ చేసింది. అంటే ఇది భారత కరెన్సీలో 310 రూపాయలతో సమానం అన్నమాట. ఈ ధరలు క్రికెట్ అభిమానులకు శుభవార్త అని చెప్పాలి.ఒకవేళ ఇదే టోర్నీ భారత్ లో గనుక నిర్వహిస్తే ఒక్కో టికెట్ ధర రెండు వేలకు పైగానే ఉంటుంది. అయితే భారత్ ఈ టోర్నీలోని తన అన్ని మ్యాచ్ లని దుబాయ్ వేదికగా ఆడబోతున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ ల టికెట్ల ధరలను మాత్రం ఇంకా ఫిక్స్ చేయలేదు. కానీ దుబాయిలో భారత్ ఆడే మ్యాచ్ ల ద్వారా లబ్ధి పొందాలని పాకిస్తాన్ భావిస్తుంది.

ముఖ్యంగా హై వోల్టేజ్ యాక్షన్ మ్యాచ్ అయిన భారత్ %-% పాకిస్తాన్ మ్యాచ్ లకు భారీగా టికెట్ల రేట్లు పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. అలాగే బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లతో భారత్ ఆడే మ్యాచ్ల ద్వారా మంచి టిక్కెటింగ్ ఆదాయాన్ని రాబట్టవచ్చని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు యోచిస్తుంది. త్వరలోనే ఈ టికెట్ రేట్లపై ఎమిరేట్ క్రికెట్ బోర్డు, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ), పాకిస్తాన్ కి నివేదిక సమర్పించిన తర్వాత ఫీజులపై నిర్ణయం రాబోతోంది.

దీంతో భారత్ - పాకిస్తాన్ మ్యాచ్ టికెట్ల ధర ఎంత ఉండబోతుందో అన్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. అయితే పాకిస్తాన్ లో జరగబోయే బంగ్లాదేశ్ %-% పాకిస్తాన్ మ్యాచ్ కి ఒక్కో టికెట్ ధర రూ. 2000 గా ఫిక్స్ చేసింది. అంటే ఇది భారత కరెన్సీలో 620 రూపాయలు. ఈ మ్యాచ్ పాకిస్తాన్ లోని రావల్పిండిలో జరగబోతోంది. మొత్తానికి లాస్ లో ఉన్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు.. భారత్ మ్యాచ్ ల ద్వారా తమ బోర్డుని గట్టెక్కించాలని భావిస్తోంది.

# పండగ బాక్సాఫీస్

**పుష్ప 2 తరువాత తెలుగు బాక్సాఫీస్‌కి కొంత గ్యాప్ వచ్చినా, ఈ సంక్రాంతి బరిలో దిగిన మూడు పెద్ద సినిమాలు థియేటర్లకు తిరిగి ప్రాణం పోశాయి. డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం, గేమ్ ఛేంజర్ సినిమాలు ఈ పండుగ సీజన్‌లో ప్రేక్షకులను ఎక్కువగన్స్ ఆకర్షించాయి. మూడు సినిమాలు భిన్నమైన జానర్‌లలో ఉండటం, ప్రేక్షకుల ఆకలి తీర్చే ప్రయత్నం చేయడంలో కొంతమేర సక్సెస్ అయ్యాయి. డాకు మహారాజ్ మాస్ ఆడియన్స్‌ను బాగా ఆకర్షిస్తోంది.**



బాలయ్య తన మాస్ ఫాలోయింగ్‌ను మరోసారి హై లెవెల్లో ఎలివేట్ చేశారు. నిర్మాత ఏమన్నారంటే.. యాక్షన్, ఎమోషన్ల మేళవింపుతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బాగానే కలెక్షన్లు రాబడుతోంది. మాస్ బెల్ట్స్‌లో ఈ సినిమా ఊపు ఎక్కువగా ఉండడం విశేషం. బాలయ్య కెరీర్ లోనే బెస్ట్ ఓపెనింగ్స్ అందుకున్న సినిమాగా రికార్డు క్రియేట్ చేసింది. మరోవైపు సంక్రాంతికి వస్తున్నాం ఫ్యామిలీ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తోంది. వెంకటేష్ బ్రాండ్, అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సంక్రాంతి పండుగ





వాతావరణానికి మంచి అనుకూలతను కలిగించింది. ఇక గేమ్ ఛేంజర్ విషయా నికి వస్తే, మొదటి రోజు హైప్ బాగానే ఉండినా, టాక్ అనుకున్న స్థాయిలో రాలేదు. కానీ సినిమాకు ఉన్న భారీ థియేటర్ కౌంట్ కారణంగా ఆదాయం బాగానే ఉంది. మెల్లగా గేమ్ ఛేంజర్ థియేటర్ల సంఖ్యను తగ్గిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక బాక్సాఫీస్ నంబర్లను పక్కన పెట్టినా, ఈ సినిమాలు మూడు కూడా థియేటర్లలో ప్రేక్షకులను రప్పించడంలో విజయవంతమ య్యాయి. థియేటర్ల ఆర్థిక లాభాలు కూడా ఈ మూడు సినిమాల విడుదలతో గణనీయంగా పెరి గాయి. ప్రతి టికెట్ విక్రయం వెనుక పార్కింగ్ ఆదాయం, క్యాంటీన్ ఆదాయం ప్రధాన పాత్ర పోషించాయి. ప్రత్యేకంగా, ఫ్యామిలీ ప్రేక్షకులు ఎక్కువగా వచ్చే సంక్రాంతికి వస్తున్నాం సినిమా క్యాంటీన్ ఆదాయాన్ని మరింతగా పెంచింది. పిల్లలతో కుటుంబం మొత్తం సినిమా చూడటానికి రావడం వల్ల థియేటర్ ఇన్ సైడ్ ఫుడ్ ఐటమ్స్ కొనుగోళ్లలో మరింత పెరుగుదల కనిపించింది. ఇంకా, చిన్న థియేటర్లలో అదనపు ప్లాస్టిక్ కుర్చీలు, సోఫాల వంటి ఏర్పాట్లు కూడా మంచి ఆదాయాన్ని రాబట్టాయి. ఫుల్ హౌస్ కనిపించే థియేటర్లు సంక్రాంతి సీజన్ వాతావరణాన్ని మరింత రసవత్తరంగా మార్చాయి. తక్కువ సీటింగ్ కెపాసిటీ ఉన్న థియేటర్లలో ఇలాంటి సొల్యూషన్స్ మరింత లాభాలను అందిం చాయి. ఈ తరహాలో ప్రతీ మూడు నెలలకోసారి ఆడియెన్స్ ను ఆకట్టుకునేలా ఉంటే సింగిల్ స్క్రీన్ థియేటర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పవచ్చు.



## శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న రాక్షస

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస ట్రైలర్ నచ్చి తెలుగు రైట్స్ ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా హీరో ఫస్ట్ లుక్ ను పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్ లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హారర్ చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ.."ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్ ను అందిస్తుంది. సంక్రాంతి సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. త్వరలోనే టీజర్ ట్రైలర్ ను కూడా రిలీజ్ చేస్తాం. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు.

## పాన్ ఇండియాలో జగపతిబాబు

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా కలయికలో భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న సంగతి తెలిసిందే. ఉప్పెన వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు డైరెక్ట్ చేస్తోన్న సినిమా ఇది. రామ్‌చరణ్16గా రూపొందుతోన్న ఈ సినిమా కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రామ్‌చరణ్ 16లో రామ్ చరణ్‌కు జోడీగా బాలీవుడ్ బ్యూటీ డాల్ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కరుణడ చక్రవర్తి శివరాజ్ కుమార్, విలక్షణ నటుడు జగపతిబాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు న్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింత పెంచుతూ జగపతి బాబు ఆసక్తికరమైన విషయాన్ని తెలియజేశారు. తన పాత్రకు సంబంధించి బిహైండ్ ది సీన్ వీడియోను ఆయన షేర్ చేశారు. అంకిత భావంతో తనకిచ్చిన పాత్రలో ఒదిగిపోయే నటుడిగా జగపతిబాబుకి పెట్టింది పేరు. జగపతిబాబు షేర్ చేసిన వీడియో ఇప్పటికే అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ 'చాలా కాలం తర్వాత రామ్ చరణ్ 16కోసం బుచ్చిబాబు సానా చాలా మంచి పాత్రనిచ్చారు. ఈ సినిమాలో నా లుక్ చూసి నాకెంతో సంతృప్తి కలిగింది' అన్నారు. తాజాగా ఈ వెర్సటైల్ యాక్టర్ సినిమాలో తన లుక్ గురించి చేసిన వ్యాఖ్యలతో అందరిలో మరింత ఆసక్తి, అంచనాలు పెరిగాయి. జగపతిబాబు ఇప్పటి వరకు చూడనటువంటి సరికొత్త అవతార్‌లో మనకు కనిపించబోతున్నారు.



## జాతిరత్నాలు డైరెక్టర్ విడుదల చేసిన "వాషింగ్టన్ సుందర్"

ఎస్ ఎస్ మూవీ కార్పొరేషన్ పతాకం పై సత్య వినుగొండ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న తాజా చిత్రం "వాషింగ్టన్ సుందర్". అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను జాతి రత్నాలు దర్శకులు అనుదీప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సత్య మాట్లాడుతూ ' ఇదొక వేరైటి యాక్షన్ తో కూడిన ఫన్ ఎంటర్ టైనర్ మా చిత్ర పోస్టర్ ను అనుదీప్ ఆవిష్కరించడం సంతోషంగా వుంది. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. మా సినిమాను అన్ని హంగులతో మార్చి నెలలో రిలీజ్ చేయాలనుకుంటున్నాం."అన్నారు.



## 'బ్రహ్మా ఆనందం'లో అందరూ గొప్పగా నటించారు- బ్రహ్మానందం



మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి సూపర్ డూపర్ హిట్ చిత్రాలతో 100% సక్సెస్ రేటుని సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్. ఈ ప్రొడక్షన్ నుంచి నుంచి రానున్న నాలుగో సినిమా 'బ్రహ్మా ఆనందం'. హాస్య బ్రహ్మ పద్మశ్రీ అవార్డ్ గ్రహీత బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ హీరోయిన్స్‌గా నటించారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పకులుగా డెబ్యూ డైరెక్టర్ ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 14న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ మేరకు గురువారం నాడు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో..'పద్మశ్రీ' బ్రహ్మానందం మాట్లాడుతూ.. 'బ్రహ్మా ఆనందం చిత్రానికి నిర్మాత రాహుల్ మెయిన్ పిల్లర్. వరుసగా మూడు హిట్లు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు. సెట్‌లో ప్రతీ పని దగ్గరుండి చేసుకుంటారు. నిఖిల్ వచ్చీ రావడంతోనే టెన్షన్ పడుతూ కాస్త తేడాగా కనిపించాడు. మీ కోసం, మీ పేరు మీదే సినిమా కథను రాసుకున్నాను అని, మీరు ఒప్పుకోకపోతే సినిమాను చేయను అని కాస్త తడబడుతూ చెప్పాడు. హీరో ఎవరు? అని అడిగా. రాజా గౌతమ్ అని చెప్పారు. ఆ తరువాత వెన్నెల కిషోర్ నుంచి ఫోన్ వచ్చింది. సరదాగా, నవ్వుతూ షూటింగ్ చేశాం. మితేష్ ఫోటోగ్రఫీ అద్భుతంగా ఉంటుంది. శాండిల్య మ్యూజిక్ ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. వెన్నెల కిషోర్ అద్భుతంగా నటించారు. సెట్‌లో యాక్టింగ్ చేసేటప్పుడే నాకు నవ్వొచ్చేది. ఈ చిత్రంలో అందరూ గొప్పగా నటించారు. నా లెగసీని కంటిన్యూ చేసే వారిలో కిషోర్ ఒకరు. దివిజ ఎంతో సహజంగా నటించింది. ఈ సినిమాకు ఓ రూపం రావడానికే ఎన్నెన్నో ట్విస్టులు వచ్చాయి.



## రాశిఖన్నా సంక్రాంతి ట్రీట్

సాంప్రదాయం ఓవైపు.. గ్లామర్ ఎలివేషన్ మరోవైపు.. ఈసారి సంక్రాంతి బ్లౌజ్‌ల ఎంపిక మునపటితో పోలిస్తే చాలా స్పైసీగా కనిపించాయి. బుల్లితెర నటీమణులు, వెండితెర కథానాయికలు సంక్రాంతి సందర్భంగా తమ ఫ్యాషన్ సెన్స్ విషయంలో చాలా అప్ గ్రేడ్ అయ్యారు. మునుపటి రోజులతో పోలిస్తే ఇటీవల కొంత ఎక్స్ పోజింగ్ కూడా ఎక్కువైందనేది కాదనలేని నిజం. ఈ మకర సంక్రాంతిని పురస్కరించుకుని అందాల కథానాయిక రాశీఖన్నా ఇచ్చిన ట్రీట్ అందుకు మినహాయింపేమీ కాదు. రాశీ చూడటానికి ట్రెడిషనల్ లుక్ లో కనిపించినా అందమైన బ్లౌజ్ ని స్పైసప్ చేసింది. ఒకే ఒక్క హుక్స్ పెట్టుకుని, అందమైన డిజైనర్ బ్లౌజ్ తో కవ్వించింది రాశీ. ఇక ఈ బ్లౌజ్ కి తగ్గట్టే, డిజైనర్ శారీని కూడా ఎంపిక చేసుకుంది. ఓవరాల్ లుక్‌లో రాశీ ట్రీట్ అభిమానులను కట్టి పడేస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ యువతరంలో వైరల్‌గా మారుతున్నాయి. నిర్మాత ఏమన్నారంటే.. ఎర్ర అంచు చీర.. డిజైనర్ బ్లౌజ్ లో రాశీ ఖన్నా టూమచ్ గా కవ్విస్తోంది! అంటూ అభిమానులు భేజారైపోతున్నారు. రాశీ నెవ్వర్ బిఫోర్ లుక్ ఇది అంటూ వెబ్ లో వైరల్ చేస్తున్నారు. రాశీఖన్నా నిజంగా ఈ డ్రెస్ లో ఎంతో అందంగా ఉందంటూ పలువురు అభిమానులు లవ్ ఈమోజీలను షేర్ చేస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ప్రస్తుతం వరుసగా వెబ్ సిరీస్‌లు, సినిమాల్లో నటించేందుకు రాశీ సన్నాహకాల్లో ఉందని సమాచారం.



## నాన్నగారు ఎంతో మందికి స్ఫూర్తి

రోడ్లే లేని రోజుల్లో నాన్న ఇక్కడికివచ్చి ఇంతపెద్ద అన్నపూర్ణ స్టూడియోస్ ఎలా స్థాపించారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు. అన్నపూర్ణ స్టూడియోస్ ఎంతో మంది టెక్నిషియన్స్, కొత్త ఆర్టిస్ట్ లు, కొత్త డైరెక్టర్స్ కు ఉపాధి కల్పించింది. ఎంతో మందికి ఏయన్నార్ స్ఫూర్తి' అన్నారు కింగ్ అక్కినేని నాగార్జున. అన్నపూర్ణ స్టూడియోస్ ఏర్పాటు చేసి 50 ఏళ్లు అయిన సందర్భంగా కింగ్ అక్కినేని నాగార్జున ప్రత్యేక వీడియో విడుదల చేశారు.

ఈ ప్రత్యేక వీడియోలో కింగ్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ..అన్నపూర్ణ స్టూడియోస్ కి 50వ ఏడు మొదలైయింది. నాన్న ప్రతి సక్సెస్ ఫుల్ మ్యాన్ వెనుక ఒక విమెన్ ఉంటుందని నమ్మేవారు. ఆయన సక్సెస్ వెనుక మా అమ్మ వున్నారని ఆయన బిలిఫ్. అందుకే ఈ స్టూడియోకి అన్నపూర్ణ స్టూడియోస్ అని పేరు పెట్టారు. అన్నపూర్ణ స్టూడియోస్ కి వచ్చినప్పుడల్లా అమ్మ నాన్న ఇక్కడే వున్నారనిపిస్తుంది. ఇక్కడ ప్రతి ప్లేస్ వారి ఫేవరేట్ ప్లేస్.

అన్నపూర్ణ స్టాఫ్ ని మేము ఫ్యామిలీగా భావిస్తాం. ఇవాళ స్టూడియో కళకళలాడుతుందంటే అది అన్నపూర్ణ ఫ్యామిలీ మూలంగానే. వాళ్ళు అన్నపూర్ణ వారియర్స్. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు. 50 ఏళ్ల క్రితం సంక్రాంతి పండక్కి అన్నపూర్ణ స్టూడియోస్ ఓపెన్ అయ్యింది. ఆ తర్వాత ప్రతి సంక్రాంతికి అమ్మగారు నాన్నఅన్నపూర్ణ ఫ్యామిలీతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసేవారు. ఆ ట్రెడిషన్ ఇప్పటికీ అలానే కంటిన్యూ అవుతోంది.

లైఫ్‌లో నాకు, మా పిల్లలకు, నాన్న పెద్ద ఇన్స్పిరేషన్. మా ఫ్యామిలీ ఒక్కరికే కాదు బయట చాలా మందిని కలసినప్పుడు నాన్న గురించి ఎంతో పాజిటివ్‌గా మాట్లాడతారు. ఆయన లైఫ్ పెద్ద ఇన్స్పిరేషన్ అంటూ వుంటారు. ఏయన్నార్ లివ్స్ ఆన్. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు' తెలియజేశారు నాగార్జున.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.